

● జాతీయస్థాయి యోగాసన పోటీలకు విజ్ఞాన్స్ విద్యార్థులు 5

17వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
# సూర్య
## అమరావతి
బుధవారం 20 డిసెంబర్ 2023 పేజీలు 8



అభ్యర్థుల జాబితా ఖరారుపై
# కొనసాగుతోన్న కసరత్తు

- పలు నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చాలని నిర్ణయం
- ఇప్పటికే 11 నియోజకవర్గాల్లో ఇన్‌చార్జ్‌లు మార్పు
- మరి కొన్ని నియోజకవర్గాల్లోనూ ఇన్‌చార్జ్‌ల మార్పుపై చర్చలు
- సీఎంను కలిసిన పలువురు ఎమ్మెల్యేలు

(గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో)
వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా ఖరారుపై సీఎం జగన్ కసరత్తు కొనసాగుతోంది. పలు నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులను మార్చాలని నిర్ణయించిన సీఎం జగన్.. ఇప్పటికే 11 మిగతా 5లో

ప్రజలకు మెరుగైన
# ఆరోగ్యం

- వైద్య, ఆరోగ్యశాఖలో విప్లవాత్మక సంస్కరణ తెచ్చిన సీఎం జగన్
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని వెల్లడి
- వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల వైద్యం
- స్మార్ట్ కార్డులు పంపిణీ ప్రారంభించిన మంత్రి

వివరాలు 2లో



ప్రజలకు చేరువలో..
# నాణ్యమైన వైద్యం



- వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత
- విలేజ్ క్లినిక్‌లు, అర్బన్ పీహెచ్‌సీలతో ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**కృష్ణలంక, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ఈ రంగంలో సంస్కరణలపై దాదాపు రూ. 32 వేల కోట్లు ఖర్చు చేసిందని.. డా. వైఎస్ఆర్ యూపీహెచ్‌సీలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ప్రజలకు మిగతా 2లో...

# అత్యంత ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

క్రైస్తవ విశ్వాసాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహిద్దాం.. : జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** క్రైస్తవ సోదర, సోదరీమణుల విశ్వాసాలు ఉట్టిపడేలా సెమిక్రిస్మస్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. ఈ నెల 20వ తేది బుధవారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న 2



# సత్తా చూపుతాం..

ప్రభుత్వానికి బుద్ధి చెపుతాం



- వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం
- అంగన్వాడీలు పేదవారి లాగా కన్పించడం లేదా?
- మరో మూడు నెలల్లో ప్రజలే మీ ప్రభుత్వ తాళాలు పగలగొడతారు
- అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నిరసన

వివరాలు 2లో



# ప్రజలకు మెరుగైన ఆరోగ్యం

## వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ ప్రారంభించిన మంత్రి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైద్య ఆరోగ్యశాఖలో ఎన్నో విప్లవాత్మక మార్పులు, సంస్కరణలను తీసుకొచ్చారని రాష్ట్ర ఆరోగ్య, వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని కొనియాడారు. మంగళవారం స్థానిక భారత్ పేటలోని 140 వార్డు సచివాలయం వద్ద డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వైద్యసేవలు రూ.25 లక్షల వరకు పెంపుదలపై అవగాహన కార్యక్రమం, అధునీకరించిన డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య, వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని, శాసన మండలి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మద్దాళి గిరిధర్, నగరపాలక సంస్థ మేయరు కావటి శివనాగ మనోహర్ నాయుడు, డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ బాలజీ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య, వైద్య విద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.25లక్షల విలువైన వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవడం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సరికొత్త చరిత్ర సృష్టించారన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలన్న మహోన్నతమైన ఆలోచనతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకంకు ప్రాణంపోస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరింత బలోపేతం చేస్తున్నారన్నారు. గతంలో ఆరోగ్యశ్రీ పథకంలో 1059 ఉన్న వైద్య చికిత్సలను రాష్ట్ర ముఖ్యమంత్రి 3,257కు పెంచి పేదవాళ్ళ ఆరోగ్యం, ఉచిత వైద్యంకు అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 2007 లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభిస్తే, పది సంవత్సరాల తరువాత ఇదే పథకంను ఆయుష్మాన్ భారత్ పేరుతో కేంద్రం అమలు చేయటంతో దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల్లో ఆరోగ్యశ్రీ పథకంకు దాదాపు రూ. 5,100 కోట్లు ఖర్చు పెడితే, ప్రస్తుతం పేదవాడి ఆరోగ్యంకు భరోసా కల్పించేందుకు మనసున్న ముఖ్యమంత్రి ఆరోగ్యశ్రీ పథకంకు సంవత్సరానికే రూ.4000 కోట్లు ఖర్చు చేయటం జరుగుతుందన్నారు. గతంలో నెట్ వర్క్ ఆసుపత్రులు 715 ఉంటే, ప్రస్తుతం 2,350 కి పైగా ఎన్ ప్యానెల్ ఆసుపత్రులను పెంచి పేదవారికి పూర్తి స్థాయిలో ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించటం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న విలేజ్ క్లినిక్ ల నుంచి పీహెచ్సీలు, సీహెచ్సీలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, టీచింగ్ ఆసుపత్రులు, మెడికల్ కళాశాలకు నాడు నేడు ద్వారా రూ.17,000 కోట్లు తో అభివృద్ధి చేసి కార్పరేట్ స్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందించేలా తీర్చిదిద్దటం జరిగిందన్నారు. వైద్యారోగ్య శాఖలో వైద్యులు, వైద్యసిబ్బందిని 53,000 వరకు నియమాకం చేసి రాష్ట్రం దేశానికే ఉద్యోగుల నియామకంపై రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. అనారోగ్యానికి గురైన పేదవాళ్ళకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కార్పోరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందిస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వంద అడుగులు ముందుకు వేసి పేదవాళ్ళ ఇంటి ముంగిటకే కార్పోరేట్ వైద్యసేవలను అందిస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలతో వైద్యశిబిరాలను ఎంతో విజయవంతంగా నిర్వహించటం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ ఫేజ్ జనవరి 1 వ తేదీ నుంచి నిర్వహించి, మరింత మెరుగ్గా నాణ్యమైన వైద్యసేవలను అందించటం జరుగుతుం దన్నారు. ప్రతి పార్లమెంట్ లో ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటుకు ఇప్పటికే ఉన్న 11 వైద్య కళాశాలలను నాడు-నేడు లో అభివృద్ధి చేయటం జరిగిం దని, నూతనంగా 5 కళాశాలలను ప్రారంభించటం జరిగిందని, మిగిలినవి దశల వారీగా ప్రారంభించుకోవటం జరుగుతుందన్నారు. అందరికీ ఆరోగ్య భరోసా కల్పిస్తూ అత్యంత ఖరీదైన వైద్యచికిత్సలను ఉచితంగా అందిస్తున్న ఆరోగ్యశ్రీ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పేదవాళ్ళకు ఆరోగ్యభ రోసా కల్పిస్తూన్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంకల్పానికి ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాలన్నారు. శాసనమండలి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, శాసన సభ్యులు మద్దాళి గిరిధర్, మేయరు కావటి శివనాగ మనోహర్ నాయుడు, డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ బాలజీ మాట్లాడారు. ఆరోగ్యశ్రీ పథకంలో అందిస్తున్న వైద్యసేవలపై, సమీపంలో ఉన్న నెట్వర్క్ ఆసుపత్రులలో అందించే సేవల వివరాలతో రూపొందించిన యాప్ పై ఎఎన్ఎంలు, వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించి, పథకంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలన్నారు.

# సత్తా చూపుతాం.. ప్రభుత్వానికి బుద్ధి చెపుతాం

**గన్నవరం, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు వారం రోజులుగా చేస్తున్న నిరసన మంగళవారం గన్నవరంలో కొనసాగింది. 400 మంది కార్యకర్తలు పోరాటంలో పాల్గొన్నారు. జీతాలు పెంచాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని, అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సమయంలో 'నేను ఉన్నాను.. నేను విన్నాను' అంటూ హామీలు గుప్పించిన జగన్.. నేడు తమ డిమాండ్లను కనీసం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తమ సత్తా చాటి, వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మహేష్ మాట్లాడుతూ.. పేదల ప్రభుత్వమని చెప్పుకొనే సీఎంకి అంగన్వాడీలు పేదవారి లాగా కన్పించడం లేదా? బలవంతంగా కేంద్రాల తాళాలు పగలగొట్టించడం కాదు జగన్, మరో మూడు నెలల్లో ప్రజలే మీ ప్రభుత్వ తాళాలు పగలగొడతారని హెచ్చరించారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు బెజవాడ తాతబ్బాయి మాట్లాడుతూ.. అంగన్వాడీలను నిర్లక్ష్యం చేస్తే మిమ్మల్ని ఇంటికి పంపిస్తారు' అని అన్నారు. వారం రోజులుగా అంగన్వాడీలు సమ్మె బాట పట్టి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా జగన్ కు చీమకుట్టినట్టు లేదన్నారు. మహిళల ఓట్లతో గెలిచిన జగన్, తర్వాత వారి గురించి మర్చిపోవడం దారుణమన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు రోడ్డు మీదకు వచ్చి రాస్తారోకోలు దిగక ముందే పాలకులు తెరవాలన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి సంఘం నాయకులు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు. మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీ కార్మిక సంఘం నాయకులు సమ్మక్క లలిత కుమారి అంగన్వాడీ కార్యకర్తల ఆందోళన శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.

# అత్యంత ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

సెమి క్రిస్మస్ వేడుక ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 20వ తేదీన సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సెమి క్రిస్మస్ వేడకలలో పాల్గొని క్రైస్తవ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలను తెలియజేయనున్నారన్నారు. వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. సుమారు 2,500 మంది చర్చి ఫాదర్లు, క్రైస్తవ మత పెద్దలతో పాటు 5 వేల మందికి పైగా క్రైస్తవ సోదర, సోదరీమణులు హాజరు కానున్న దృష్ట్యా తగిన సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకానున్న దృష్ట్యా నగర పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రాంగణాన్ని ప్రధాన వేదికను సర్వంగసుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విజయవాడ సబ్ కలెక్టర్ అదితి సింగ్ పర్యవేక్షణలో ప్రధాన వేదికకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి కావచ్చాయన్నారు. ఆర్అండ్‌బి అధికారుల పర్యవేక్షణలో పటిష్టమైన బ్యారీగేట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో తాత్కాలిక వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా సమాచార ఇంజనీరింగ్ పర్యవేక్షణలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రైస్తవ సోదర, సోదరీమణులు క్యాండిల్ లైట్ ను నిర్వహించనున్నారని ఇందుకు తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు అగ్నిమాపక పరికరాలను సిద్ధంగా ఉంచామన్నారు. కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేశామని, వేడుకలలో పాల్గొనేవారికి అల్పాహారం త్రాగునీరుని పంపిణీ చేసేలా జిల్లా పౌరసరఫరాల అధికారి జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సెమి క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదర సోదరీమణులు క్రైస్తవ మత పెద్దలు, చర్చి ఫాదర్ల సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రార్థనలు నిర్వహించి సెమి క్రిస్మస్ కేక్‌ను కట్ చేయనున్నారని జిల్లా కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

సెమి క్రిస్మస్ వేడకల పరిశీలనలో జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ రెవెన్యూ, పోలీస్, ఆర్అండ్‌బి, ఆర్‌డబ్ల్యుఎస్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ పౌర సపరఫరాలు, అగ్నిమాపక, సమాచార పౌర సంబంధాలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువలో నాణ్యమైన వైద్యం





నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేశాయని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. విజయవాడ కృష్ణలంక, స్వర్గపురి సమీపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రూ. 99.40 లక్షల వ్యయంతో నిర్మించిన ఆయుష్మాన్ భారత్-డా. వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)ని కలెక్టర్ డిల్లీరావు, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి, అధికారులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. యూపీహెచ్‌సీలోని మెడికల్ ఆఫీర్ గదితో పాటు రిసెప్షన్, ఇన్‌పేషెంట్, ఫార్మసీ తదితర విభాగాలను ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషిచేస్తోందని.. డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా పథకాల ద్వారా ఆరోగ్య భద్రతకు భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. అన్ని రకాల సౌకర్యాలతో గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, పట్టణాల్లో యూపీహెచ్‌సీల ద్వారా ప్రజలకు అత్యంత చేరువలో వైద్య సేవలు అందుబాటులో ఉంటున్నట్లు వివరించారు. ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరగిందని.. పూర్తిస్థాయిలో వైద్య అధికారులతో పాటు సహాయ సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఒక్క ఎన్‌టీఆర్ జిల్లాలోనే 2019, ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు వివిధ రకాల చికిత్సలు, శస్త్రచికిత్సల కోసం రూ. 427 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపా రు. వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా పథకాన్ని తమవద్ద కూడా ప్రారంభించేందుకు వివిధ రాష్ట్రాలు చూస్తున్నాయని కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు.

### విప్లవాత్మకంగా వైద్యరంగం ఆధునికీకరణ

**మేయర్ రాయన భాగ్యలక్ష్మి**

నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని వైద్య రంగం ఆధునికీకరణకు రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషిచేస్తోందని పేర్కొన్నారు. నగరంలో 40 యూపీహెచ్‌సీలు సేవలు అందిస్తున్నాయని.. వీటిద్వారా పేదలకు తమ చేరువలోనే ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన అందిస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా సమాజంలోని చిట్టచివరి వ్యక్తి వరకూ వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. యూపీహెచ్‌సీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేయర్ భాగ్యలక్ష్మి సూచించారు.

### వైద్యం కోసం సామాన్యులు ఇబ్బందిపడకూడదనే

**తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్**

విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం సామాన్యులు ఇబ్బందిపడకూడదనే ఉద్దేశంతో వారికి అత్యంత దగ్గరగా యూపీహెచ్‌సీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. భ్రమరాంబపురం ప్రాంతంలోని చాలామంది రోజుకూలీలు అని.. వారికి నాణ్యమైన వైద్య సేవలు



అందించేందుకు ఈ యూపీహెచ్‌సీ బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం ప్రభుత్వం అందిస్తోందన్నారు. మున్ముందు ముఖ్యమంత్రి నేతృత్వంలో ఇదే విధంగా సంక్షేమ పథకాలు అమలవుతాయని దేవినేని అవినాష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి మహేష్, జిల్లా ప్రోగ్రామింగ్ మానిటరింగ్ ఆఫీసర్ డా. నవీన్, యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా. ప్రియాంక, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు తదితరులు హాజరయ్యారు.



### వ్యవసాయం, అనుబంధ రంగాలలో సహకారం కోసం..

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యం



**విజయవాడ, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** వ్యవసాయం, అనుబంధ రంగాల లో సహకారం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం అయింది. ఈ సహకారంతో విస్తృతమైన సాంకేతిక మద్దతును అందిస్తుంది. నాణ్యత, సుస్థిరతపై నిర్మించిన వికసిత్ భారత్ వైపు ఆంధ్రప్రదేశ్ ప్రయాణానికి ఆజ్యం పోస్తుంది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సమక్షంలో ఆంధ్రప్రదేశ్ 'గున్వత్ సంకల్పం' జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. జాక్సే షా, ఛైర్ పర్సన్, క్యూసీఐబీ గోపాలకృష్ణ ద్వివేది, ఆర్.బీ.కే. స్పెషల్ కమిషనర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చిరంజీవ్ చౌదరి, ప్రభుత్వ మార్కెటింగ్, సహకార అభివృద్ధి ముఖ్య కార్యదర్శిబీ హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ కమిషనర్ డాక్టర్ ఎస్.ఎస్.శ్రీధర్ హాజరయ్యారు. రాష్ట్ర వ్యవసాయ రంగానికి బలమైన కన్ఫర్మేషన్ అసెస్మెంట్ ఫ్రేమ్ వర్క్ ను అభివృద్ధి చేయడం, రూపకల్పన చేయడంలో క్యూసీఐ తన నైపుణ్యాన్ని అందిస్తుంది. ఈ ఫ్రేమ్ వర్క్ స్పష్టమైన నాణ్యతా ప్రమాణాలను ఏర్పాటు చేస్తుంది. ఫారం నుంచి ఫోర్క్ వరకు అంతటా ఉత్తమ పద్ధతులకు కట్టుబడి ఉండేలా చేస్తుంది. నాణ్యమైన పర్యావరణ వ్యవస్థను సమర్థవంతంగా నావిగేట్ చేయడానికి అవసరమైన పరిజ్ఞానం, నైపుణ్యాలతో రైతులు, సహకార సంఘాలు, పరిశ్రమ ప్లేయర్లు, ప్రభుత్వ అధికారులకు సాధికారత కల్పిస్తూ, అన్ని స్థాయిలలో వాటాదారులకు కీలకమైన శిక్షణా కార్యక్రమాలను అందిస్తుంది. అదనంగా, క్యూసీఐ తన గౌరవనీయమైన అక్రిడిటేషన్ సేవలను అందిస్తుంది. ఇది ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత, భద్రతపై నమ్మకాన్ని మరింత పెంచుతుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ పరివర్తనాత్మక కార్యక్రమంలో క్యూసీఐతో చేతులు కలపడం సంతోషంగా ఉందన్నారు. రైతులతో సహా వ్యవసాయం, దాని అనుబంధ రంగాలతో సంబంధం ఉన్న భాగస్వాములందరికీ క్షేత్రస్థాయిలో నాణ్యమైన పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా క్యూసీఐ చైర్ పర్సన్ జాక్సే షా, మాట్లాడుతూ యువతను శక్తివంతం చేయడానికి గౌరవ్ కాల్ లో విక్షిత్ భారత్ కోసం సమగ్ర నాణ్యమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో దోహదపడే అవకాశాన్ని అందించడానికి క్యూసీఐ ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలతో చురుకుగా సహకరిస్తుందని చెప్పారు. ఈ సహకారం సామర్థ్య పెంపు, జ్ఞాన భాగస్వామ్యంపై దృష్టి పెడుతుందన్నారు. దీర్ఘకాలికంగా నాణ్యత హామీ పద్ధతులను స్వతంత్రంగా నిర్వహించడానికి రాష్ట్ర సంస్థలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వీటితో పాటు గున్వట్ట గురుకులం వంటి క్యూసీఐ చేపట్టిన వివిధ యువజన సాధికారత కార్యక్రమాల వల్ల కూడా ఆంధ్రప్రదేశ్ యువత ప్రయోజనం పొందుతుందన్నారు. ఈ సందర్భంగా ఐఏఎస్, ఆర్బీకేల చీఫ్ కమిషనర్, ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది మాట్లాడుతూ ఐఎన్డీజీ వంటి బహుళ రకాల పథకాల ద్వారా వ్యవసాయం, దాని అనుబంధ రంగాలలో క్యూసీఐ నాణ్యమైన సంస్కృతిని నిర్మిస్తోందన్నారు. ఏపీ, క్షేత్రస్థాయిలో నాణ్యమైన కార్యక్రమాన్ని నడిపించడంలో గ్రామీణ భారతాన్ని అగ్రగామిగా నిలిపేందుకు 'సర్పంచ్ సంవాద్' వంటి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. క్యూసీఐ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఈ వ్యూహాత్మక సహకారం రైతుల నుంచి అగ్రి స్టార్టప్ల వరకు రాష్ట్ర వ్యవసాయ వాటాదారులకు కచ్చితంగా ప్రయోజనం చేకూరుస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా క్యూసీఐ సీఈవో-ఎన్బీక్యూపీ డాక్టర్ ఎ.రాజ్ మాట్లాడుతూ ఇది ఆంధ్రప్రదేశ్ గుణ సంకల్ప్ పార్ట్-1 అన్నారు. రెండో భాగంలో త్వరలోనే హెల్త్ కేర్, ఎడ్యుకేషన్, ఇండస్ట్రీ, ఇతర రంగాలపై చర్చలు, సహకారాలు ఉంటాయని తెలిపారు. వ్యవసాయాన్ని పునర్నిర్వచించడం, సాంకేతిక విప్లవాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా వ్యవసాయ పరిశ్రమను పునరుద్ధరించడం, రైతులను నేరుగా మార్కెట్లతో అనుసంధానించడానికి ఈ-ఫామ్ మార్కెట్ వేదిక, ఇతర కీలక అంశాలపై చర్చకు నేతృత్వం వహించిన ప్రముఖ వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐసిటి టూల్స్, ఉత్తమ పద్ధతుల భాగస్వామ్యం, సామర్థ్యాన్ని పెంపొందించడంపై చర్చలతో సర్పంచి కమ్యూనిటీ కేంద్ర బిందువుగా మారిందని ఆంధ్రప్రదేశ్ గున్వత సంకల్ప్ కూడా చూసిందని చెప్పారు.

## 50 వేల మందికి పైగా విద్యార్థులకు యూనివర్శిటీ ఆఫ్ మెల్‌బోర్న్ సిఎస్ఆర్ స్పాన్సర్‌షిప్స్



**విజయవాడ, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** 9-12 తరగతుల్లోని 50 వేల కంటే ఎక్కువ మంది పాఠశాలల ఎంగేజ్ మెంట్ ప్రోగ్రామ్ నుండి ప్రయోజనం పొందేందుకు సిద్ధంగా ఉన్నారు. మెల్బో ర్న్ విశ్వవిద్యాలయం పరివర్తనాత్మక చొరవను విస్తరించడానికి ఆంధ్రప్రదేశ్‌లోని కమ్యూనిటీ, ప్రభుత్వ భాగస్వాములతో చేరింది. పాఠశాలల ఎంగేజ్‌మెంట్ ప్రోగ్రామ్ విద్యార్థుల పాఠ్యాంశాల్లో కలిసిపోతుంది. వారికి ఆసక్తిని కలిగించే కెరీర్ మార్గాలను, వారి కమ్యూనిటీలకు ఉపయోగపడతాయి. గ్లోబల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ అందించే కార్యక్రమానికి మద్దతుగా ఈ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం, జోన్ 7లోని రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్‌లు, రోటరీ ఇండియా లిటరసీ మిషన్, సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్‌తో భాగస్వామ్యం కలిగి ఉంది. స్కూల్స్ ఎంగేజ్‌మెంట్ ప్రోగ్రామ్ 2019లో ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం పూణేలోని పది పాఠశాలల్లో, మధురైలోని 9 పాఠశాలల్లో నిర్వహించబడింది.




## లైఫ్‌స్టైల్ సేల్ ప్రారంభం

**విజయవాడ, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** సుప్రసిద్ధ ఫ్యాషన్ కేంద్రంగా వెలుగొందుతున్న లైఫ్‌స్టైల్, అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'సేల్'ను ఆవిష్కరించింది. లైఫ్‌స్టైల్ లో కొనుగోలు జరిపిన వినియోగదారులు 50 శాతం వరకూ రాయితీ పొందడంతో పాటుగా మరెన్నో ఉత్సాహపూరితమైన డీల్స్‌ను తాజా శైలిలో అత్యున్నత ఫ్యాషన్ బ్రాండ్ల వ్యాప్తంగా పొందవచ్చు. ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్‌ల నుండి తాజా ట్రెండ్‌ల యొక్క విస్తృతమైన ఎంపికతో, లైఫ్‌స్టైల్ యొక్క సేల్ ఫ్యాషన్ ప్రియులకు వారి వార్డ్‌రోబ్‌లను సమున్నతం చేయడానికి గొప్ప అవకాశాన్ని అందిస్తుంది.



## బొర్రా వెంకట స్వామికి ఘన నివాళి

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బందరు మాజీ శాసన సభ్యులు బొర్రా వెంకట స్వామి 40వ వర్ధంతి కి కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘ కృష్ణా జిల్లా అధ్యక్షులు కెవివి సత్యనారాయణ, బిసి సంక్షేమ శంఘ సభ్యులు. స్థానిక బస్టాండు సెంటర్ లో గల బొర్రా వెంకట స్వామి కాంస్య విగ్రహానికి కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘ నాయకులు పుల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘ కృష్ణాజిల్లా అధ్యక్షులు కె వి వి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి షేక్ మౌలాలి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాగిత సాంబ శివ రావు, కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస రావు, కృష్ణా జిల్లా కార్యదర్శి రాగి చంద్ర శేఖర్, కృష్ణా జిల్లా కార్యదర్శి జోగి సర్వేశ్వర రావు, రాష్ట్ర మహిళా కార్యదర్శి చిలకచురి రాజ్య లక్ష్మి, కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిక, రాష్ట్ర బిసి నాయకులు అంగర తులసి దాస్, కృష్ణా జిల్లా బిసి నాయకులు మురాల వెంకటేశ్వర రావు, బిసి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాన్ బోస్కో స్కూల్ సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే

**నందిగామ, డిసెంబర్ 19, మేజర్ న్యూస్:** పట్టణంలోని ముక్కపాటి నగర్ సమీపంలోని డాన్ బోస్కో బాయ్స్ హై స్కూల్ లో మంగళవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు సువార్తను త్రికరణశుద్ధితో నేర్చుకొని మరొకరికి బోధిస్తే ప్రజల హృదయాలు పరివర్తనం చెందుతాయని చెప్పారు. లోకం చెడు వైపు ఎక్కువగా పరివర్తనం చెందే పరిస్థితులు తలెత్తినప్పుడు రక్షకుడైన యేసు వద్దకు శ్రద్ధతో నడిస్తే సమాధానం దొరుకుతుందనే విషయాన్ని బైబిల్ గ్రంథం బోధిస్తుందని తెలిపారు. క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, ఆయన చూపిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆర్.సి.యం. యాజమాన్యం కూడా ఎంతో క్రమశిక్షణ, విలువలతో డాన్ బోస్కో విద్యాసంస్థల్లో బోధన చేస్తున్నారని కొనియాడారు. అనంతరం ఆర్.సి.యం. దేవసేవకులతో కలిసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ కేకు ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## సర్కారు నిర్ణయాలతో ప్రజల ఆస్తులకు రక్షణ కరువు



**గుడివాడ, మేజర్ న్యూస్:** జగన్ సర్కారు నిర్ణయాలతో ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందని టీడీపీ ఇంఛార్జి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదుల గుడివాడ కోర్టు అవరణలో చేపట్టిన దీక్ష మంగళవారం 2వ రోజుకు చేరింది. ఈ దీక్షకు రాముతో పాటు, జనసేన ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్, పలువురు నాయకులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. జగన్ సర్కారు తీసుకువస్తున్న భూహక్కు చట్టం కారణంగా ప్రజల ఆస్తులకు భద్రత కరువైందన్నారు. ప్రజల స్థిరాస్థి హక్కును హరించేలా సిఎం జగన్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు అధికారం ఇచ్చినంత మాత్రానా వారి ఆస్తులను హరించే హక్కు ఎవరిచ్చారని రాము, శ్రీకాంత్ ప్రశ్నించారు. ఈ నిరసనలో న్యాయ వాదులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్ర విభాగంలో అతిధోపన్యాసం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణా యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో ఐ.ఐ.టి. హైదరాబాద్ ఆచార్యులు ఆచార్య జి. సత్యనారాయణ ముఖ్య వక్తగా అతిధోపన్యాసం జరిగింది. ఈ సందర్భంగా ఆచార్య జి. సత్య నారాయణ ప్రసంగిస్తూ రసాయన శాస్త్రంను అభ్యశిస్తున్న విద్యార్థులు ప్రాథమిక భావనలపై పట్టు కలిగి ఉండి నిరంతరం విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుతం ఎం. ఎస్.సీ అభ్యశిస్తున్న విద్యార్థులు సీ.ఎస్.ఐ.ర్ నెట్ లాంటి పరీక్షలు రాసి అర్హత సాధిస్తే దేశ ప్రఖ్యాత పరిశోధన సంస్థలలో ఉపకారవేతనంతో పరిశోధనలు చేసుకోవచ్చన్నారు. మెరుగైన పరిశోధనల వలన ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు కొత్త ఆవిష్కరణలకు అవకాశం లభిస్తుందన్నారు. విద్యార్థులకు వివిధ పరిశోధన సంస్థల గురించి అవకాశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆచార్య జి. సత్యనారాయణ ను డీన్ ఆఫ్ సైన్సెస్ ఆచార్య ఎం.బసవేశ్వర రావు, రసాయన శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ డి. రామ శేఖర రెడ్డి సాలువాతో సన్మానించారు.



## పిన్నెంటి సీతారామారావు మృతికి మండలి సంతాపం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కృత్తివెన్ను మండలం, మునిపెడ గ్రామానికి చెందిన ప్రముఖులు పిన్నెంటి సీతారామారావు మృతి పట్ల మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్‌లు సంతాపం వ్యక్తం చేశారు. ఇటీవల సీతారామారావు మృతి చెందగా మంగళవారం వారి స్వగృహానికి వెళ్ళి సీతారామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. సీతారామరావు కుమారుడు మహేష్‌ను పరామర్శించి సీతారామారావు తండ్రి పైడేశ్వరరావు గతంలో శాసనసభ్యుడిగా దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావుతో సన్నిహితులుగా ఉండి కలిసి పనిచేశారని, చిరకాల స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ మండలి బుద్ధప్రసాద్ వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## 26 నుండి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సమ్మె

**నందిగామ, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** 26వ తేదీ నుండి మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం సమ్మెబాట పడుతున్నట్లు సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, పారిశుధ్య కార్మికులు మంగళవారం నందిగామ మున్సిపల్ మేనేజర్ వెంకటేశ్వరరావుకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కట్టారపు గోపాల్ మాట్లాడుతూ డిసెంబర్ 26వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు సమ్మెబాట పడుతున్నారని తెలియజేశారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా అమలు చేయాలని ఇంకా పలు డిమాండ్లపై సమ్మె బాట పడుతున్నామని తెలియజేశారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు చేపట్టబోయే సమ్మెకు నందిగామ ప్రజల సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో నందిగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సైదా,శ్రీను, సంతీష్,శ్రీను పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## శాంతి, సహనాన్ని అలవర్చుకొని క్రీస్తు సూచించిన బాటలో నడవాలి : వెనిగండ్ల రాము



**గుడివాడ, మేజర్ న్యూస్:** శాంతి, సహనాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకొని క్రీస్తు సూచించిన బాటలో నడవాలని వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామంలోని బెనర్జీ నేతృత్వంలో నిర్వహించిన సెమి క్రిస్టమస్ వేడుకలో గుడివాడ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ప్రజలందరికీ రాము క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు శివప్రసాద్, మండల నాయకులు చంద్రాల చిట్టిబాబు, పెంజేంద్ర గ్రామ పార్టీ అధ్యక్షులు శివప్రసాద్, శివాజీ రెడ్డి, నారాయణ రెడ్డి, మురళి, జయరామ్, నాగలక్ష్మి, జోగి వెంకటేశ్వరరావు, మహబూబ్ బెగ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వశిక్ష అభియాన్ సిబ్బంది న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి



**గుడివాడ, మేజర్ న్యూస్:** సర్వశిక్ష అభియాన్ సిబ్బంది డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్ర నాయకులు ఎంవీఎస్ఎన్ ప్రసాద్ డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు ఎస్ఎస్ఏ సిబ్బంది చేపట్టిన పెన్ డౌన్ నిరసన మంగళవారంతో 3వ రోజుకు చేరింది. ద్వారా విద్యాశాఖలో గత 15, 20ఏళ్లుగా కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ కింద వీరు పనిచేస్తున్నారు. హెచ్ఆర్ పాలసీని అమలుచేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. సకాలంలో జీతాలు కూడా ఇవ్వకుండా ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని పేర్కొంటున్నారు. వారి డిమాండ్లు ముద్రించిన ఫ్లకార్డులను చేతపట్టి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ నెల 16 నుంచి విధులను బహిష్కరించి పెన్ డౌన్ చేస్తున్నామని, 20 నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్టు గుడివాడ, నందివాడ, పెదపారుపూడి మండలాల అధ్యక్షులు బాపూజీ, నాగేశ్వరరావు, కోటయ్యలు తెలిపారు. తమ దీక్షకు అన్ని ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాద్యాయులు మద్దతుగా నిలవడం శుభపరిణామమని ఆందోళన చేస్తున్న ఎస్ ఎస్ ఏ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. వీరి దీక్షకు సంఘీభావంగా యూటీఎఫ్, ఎస్టీయూ నాయకులు అశోక్, కేవీ సత్యన్నారాయణ, చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు





**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన వైద్య సేవలను అందించడమనే ప్రాథమిక లక్ష్యంతో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యవేక్షణలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తుందని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు భరోసా ఇచ్చారు. మంగళవారం మచిలీపట్నంలోని జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉద్యోగుల ఆరోగ్య పథక (ఈహెచ్ఎస్)విభాగం, గుండె తీరును పరిశీలించే ఎకో మిషన్‌ను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఎంప్యానెల్డ్ ఆసుపత్రులు లేదా నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో నగదు రహిత చికిత్సను పొందగలరని వివరించారు. ఇప్పటివరకు ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం కింద 2 వేలకు పైగా ప్రొసీజర్లను పెంచుకొంటూ పోయిందన్నారు. గత సోమవారం ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి ఆరోగ్య శ్రీ పథకం పరిధిని 25 లక్షల రూపాయలకు పెంచి ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారన్నారు. అందులో భాగంగా ఉద్యోగులకు సైతం ఉద్యోగుల ఆరోగ్య పథక పరిధిలో ఉన్నప్పటికీ ప్రొసీజర్స్ ను పెంచుకోవడమే కాకుండా ఏరియా ఆసుపత్రులలో, జిల్లా ఆసుపత్రులలో కొన్ని ఆసుపత్రులలో మాత్రమే వైద్య సదుపాయం ఉండేదన్నారు. గతంలో ప్రైవేట్ ఆసుపత్రుల భాగస్వామ్యంతో వైద్య సేవలు ఉద్యోగులు పొందేవారన్నారు. కృష్ణాజిల్లా విషయానికి వస్తే, మచిలీపట్నంలో వైద్య కళాశాల కారణంగా సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలు అందరికీ సమీప ప్రాంతంలోనే లభ్యమవుతున్నాయిన్నారు. ప్రభుత్వ ఉద్యోగులలో ఎవరికైనా ఆరోగ్య పరమైన సమస్యలు వచ్చినపుడు స్థానికంగానే ఉత్తమ వైద్య సేవలు ప్రస్తుతం లభించనున్నాయని కలెక్టర్ తెలిపారు. కృష్ణాజిల్లాలో 5,600 మంది ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు ఉన్నారని, అలాగే 6,400 మంది ఉద్యోగులు, 4 వేల మంది పెన్షనర్లతో కలిపి 15 వేలమందికి పైగా ఉద్యోగులు పెన్షనర్లకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ జి. గీతాబాయి, జడ్పీ సీఈవో జ్యోతి బసు,ఆర్డీవో ఎం. వాణి, తహసిల్దార్ శ్రీవిద్య, డి సి హెచ్ ఎస్ పీ. శ్రావణ్ కుమార్, కార్డియాలజిస్ట్ డాక్టర్ పవన్, ఆర్ఎంఓ డాక్టర్ నిరంజన్, మచిలీపట్నం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమారి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆశాలత, డిప్యూటీ సూపర్డెంట్లు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శ్రీనివాస్, వైయస్సార్ ఆరోగ్యశ్రీ కృష్ణాజిల్లా కో – ఆర్డినేటర్ డాక్టర్ సతీష్, ఉద్యోగ సంఘాల తరపున డిప్యూటీ తాహిసిల్దార్ పేపేటి సత్యనారాయణ (సత్య), మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ ఉల్లి కృష్ణ, పలువురు ఉద్యోగులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వానిదే బాధ్యత

### బాధితరైతు కుటుంబానికి ఆర్థిక సహాయం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రైతుల ఆత్మహత్యా ప్రయత్నాలకు వైసిపి ప్రభుత్వానిదే బాధ్యత అని మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కౌలు రైతు తక్కెళ్ళ వెంకట పూర్ణయ్య (పాపారావు) ను పరామర్శించి మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం రైతుల విశ్వాసం కోల్పోయిందని, వైసిపి ప్రభుత్వంలో ఇప్పటికే అవనిగడ్డ నియోజకవర్గంలో 5 గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రైతులకు ధైర్యం చెప్పడంలో వైసిపి ప్రభుత్వం విఫలం అయ్యిందని, అనేక నిభందనలతో రైతులలో తీవ్ర మనోవేదనకు గురౌతున్నారన్నారు. కనీసం పంట నష్ట బీమా గురించి ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదన్నారు. ఆత్మహత్యా ప్రయత్నం చేసిన రైతులకు కనీసం తక్షణ పరిహారం కూడా ఇవ్వడం లేదని, తక్షణమే రైతులకు కౌలు రైతులకు నష్ట పరిహారం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేరళ, ఆంధ్ర కల్చరల్ అసోసియేషన్ సహాయం పంపిన 25 వేల రూపాయల చెక్ ను పూర్ణయ్య కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ 2018 లో కేరళ వరదల సమయంలో అక్కడ బాధితులను ఆదుకునేందుకు దివిసీమ నుండి ఆర్ధిక సహాయం పంపినందుకు కృతజ్ఞతగా కొచ్చిన్ ఆంధ్రా కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు హరిహర నాయుడు మిచాంగ్ తుఫాన్ బాధితులను ఆదుకునేందుకు 50 వేల రూపాయల ఆర్ధిక సహాయంను పంపినట్లు చెప్పారు. అశ్వరావుపాలెం గ్రామ సర్పంచ్, విద్యానికేతన్ విద్యా సంస్థల డైరెక్టర్ 10 వేల రూపాయలను బాధిత రైతు కుటుంబానికి అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 13 సంవత్సరాల క్రితం పూర్ణయ్య అన్న నాగరాజు 10 ఎకరాల పైబడి కౌలు సాగు చేయగా ఆ సమయంలో కురిసిన వర్షాలకు భారీగా నష్టపోవడంతో పొలం వద్దనే పోలాన్ని చూసి ఆవేదన చెంది మనోవేదనకు గురై పడిపోగా సాటి రైతులు మచిలీపట్నం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారని, ఇటివల కరోనా సమయంలో పూర్ణయ్య తల్లిదండ్రులు ఒకే రోజున ఇరువురు చనిపోయారని ఆ కుటుంబంలో ఒక్కగాని ఒక్క మగదిక్కుగా ఉన్న పూర్ణయ్య ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అన్నారు. పూర్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన వారిలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, ఆర్యవైశ్య జిల్లా నేత అవనిగడ్డ మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల రాజమోహన్‌రావు (కన్నయ్య) మాజీ జడ్.పి.టి.సి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు లతో పాటు టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు అంటే బ్యాక్ వార్డ్ కులాలు కాదు.. బ్యాక్ బోన్ కులాలు

### ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు



**నందిగామ, డిసెంబర్ 19, మేజర్ న్యూస్:** పట్టణంలోని 16 వ వార్డులో "గడపగడపకు – మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా మంగళవారం గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు అంటే వెనుకబడ్డ వర్గాలు కాదు.. బీసీలు అంటే వెన్నుముక అని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిరూపించారని తెలిపారు. అప్పటి టిడిపి ప్రభుత్వం ప్రతి ఏటా రూ.పదివేల కోట్లతో, ఐదు సంవత్సరాలలో రూ.50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి.. చంద్రబాబు పాలనలోని ఐదు సంవత్సరాలలో కనీసం రూ.20 వేలకోట్లు కూడా ఖర్చు చేయలేదని చెప్పారు. కానీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ బీసీల అభ్యున్నతికి సంవత్సరానికి రూ.15 వేల కోట్ల చొప్పున 5 సంవత్సరాలలో 75 వేల కోట్లు ప్రత్యేక ఉప ప్రణాళిక ద్వారా ఖర్చు చేశారన్నారు. అదేవిధంగా వారి రాజకీయ ఎదుగుదల కోసం అన్ని నామినేటెడ్ పదవులలో (దేవాలయ ట్రస్టు బోర్డులు, మార్కెట్ యార్డ్ కమిటీలు, కార్పొరేషన్ల తదితర) బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50% రిజర్వేషన్ కల్పించి వారిని రాజ్యాధికారంలో భాగం చేశారని కొనియాడారు. బీసీల్లోని అన్ని ఉప కులాలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ లో ఏర్పాటు చేయడంతో పాటు.. బీసీల జనగణన కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని గుర్తు చేశారు. గతంలో చంద్రబాబు బీసీలకు ఇస్త్రీ పెట్టెలు, కత్తెరలు, పనిముట్లు, కుట్టు మిషన్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని నాయి బ్రాహ్మణులను తోకలు కత్తిరిస్తానని చంద్రబాబు బీసీలను చులకన భావంతో మాట్లాడిన మాటలు గుర్తు చేశారు. కానీ జగనన్న ప్రభుత్వంలో నందిగామలో బీసీలకు అగ్రతాంబూలం ఇస్తూ మున్సిపల్ వైస్ చైర్మన్ గా, మార్కెట్ యార్డ్ చైర్మన్ గా, కౌన్సిల్ సభ్యులుగా, కో ఆప్షన్ సభ్యులుగా బీసీలను, మైనారిటీలను నియమించామని వివరించారు. బీసీల అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలిచి, రానున్న ఎన్నికల్లో మరొకసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహ్మద్ మస్తాన్, వైసిపి నాయకులు అచ్చి పెదబాబు, అచ్చి చినబాబు మున్సిపల్ ఏఈ, వైస్ చైర్మన్, కౌన్సిల్, కో ఆప్షన్స్ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు విశ్వ మానవాళికి అనుసరణీయం

## బెరాకా మినిస్ట్రీస్ డైరెక్టర్ కిరణ్ పాల్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మానవులు ఎప్పుడూ ప్రేమ, కరుణ, క్షమను కలిగి ఉండాలని ఏసు క్రీస్తు చేసిన బోధనలు విశ్వ మానవాళికి అనుసరణీయమని బెరాకా మినిస్ట్రీస్ డైరెక్టర్ కిరణ్ పాల్ అన్నారు. మచిలీపట్నం మీడియా ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం స్థానిక డీఈవో కార్యాలయ మీటింగ్ హాల్లో వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలు పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు ఘనంగా నిర్వహించారు.

సీనియర్ జర్నలిస్టు నందం రామారావు అధ్యక్షతన జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలో ముఖ్య అతిధిగా పాల్గొన్న దైవసేవకులు కిరణ్ పాల్ మాట్లాడుతూ వార్తలు రాసే పాత్రికేయులు సమాజ అభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ లోకానికి శుభవార్త పరలోకం నుండి గాబ్రియల్ దేవదూత మానవాళికి తెలియజేసిందని మీరు సైతం ఇలా కూడా దేవ దూతల వంటివారని చమత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఏసుక్రీస్తు గురించి వేదాలలో సైతం ప్రాచీన ఋషులు లిఖించారని తెలిపారు. యేసు క్రీస్తు పరిశుద్ధుడు అని దూతలు పాడి సాక్షామిచ్చున్నారు. నాలో పాపము న్నదని ఎవరైనా చూపించగలరా అని తన పాపరహిత్యాన్ని ప్రకటించిన ఏసుక్రీస్తు మానవుల పాపాలకు ప్రాయశ్చిత్తబలిగా తనను తాను సిలువపై బలి యాగం చేశారన్నారు. అలాగే యేసుక్రీస్తు మరణమును జయించుట గుర్చి వివరిస్తూ యేసుక్రీస్తు శిలువలో మరణించి తిరిగి లేస్తాడని వేదాలలో వ్రాయబడి వుంది అన్నారు. తర్వాత మచిలీపట్నం మీడియా ప్రతినిధులు పాస్టర్లతో కలిసి కేక్ కట్ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా సండే స్కూల్ పిల్లలు కీర్తి అండ్ టీమ్ నిర్వహించిన పలు నృత్య సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు, సంఘ కాపరులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి యోగాసన పోటీలకు విజ్ఞాన్స్ విద్యార్థులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన 6 గురు విద్యార్థులు జాతీయ స్థాయి యోగాసన చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక య్యారని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సంద ర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడు తూ గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (వైఎస్ఏఏపీ) నిర్వహించిన 4వ రాష్ట్రస్థాయి యోగాసన చాంపియన్‌షిప్‌లో తమ యూనివర్సిటీకు చెందిన కే.సాయిక్రిష్ణ (బయోమెడికల్), ఈ.చరణ్ గణేష్ రెడ్డి (ఈసీఈ) అనే విద్యా ర్థులు రిథమిక్ పెయిర్ యోగాసన విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి నేషన ల్ లెవల్ చాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారని వెల్లడించారు. కట్టా రాజ్‌కు మార్ ( బీఎస్సీ), దారపునేని ఓం వెంకట సాయి చైతన్య( బీఎస్సీ) అనే విద్యా ర్థులు ఆర్టిస్టిక్ యోగాసన పెయిర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ లెవల్ చాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారని తెలియజేసారు. ఈ.మృనాల్ (సీఎ స్‌ఈ), జీ.ఆనంద్ అనే విద్యార్థులు ఆర్టిస్టిక్ యోగాసన పెయిర్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి నేషనల్ లెవల్ చాంపియన్‌షిప్‌కు మొదటి స్టాండ్‌బై ప్లేయర్లుగా ఎంపికయ్యారని పేర్కొన్నారు. పతకాలు సాధించి జాతీయ స్థా యి చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూ షణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫిజికల్ డైరెక్టర్లు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## అభ్యర్థుల జాబితా ఖరారుపై కొనసాగుతోన్న కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జులను మార్చారు. వారికే వచ్చే ఎన్నికల్లో సీటు ఇస్తున్నట్టు అభ్యర్థులకు స్పష్టం చేశారు. మరి కొన్ని నియోజకవర్గాల్లోనూ ఇన్‌ఛార్జిల మార్పుపై చర్చలు జరుపుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం మరికొందరు మంత్రులు, ప్రజా ప్రతినిధులకు సీఎం నుంచి పిలుపు వచ్చింది. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయానికి వచ్చిన మంత్రులు విశ్వరూప్, గుమ్మనూరు జయరాం సీఎంను కలిశారు. తూర్పుగోదావరి జిల్లాలోని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, విశాఖ జిల్లా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సీఎంతో భేటీ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల మార్పులపై వీరితో సీఎం జగన్ చర్చించినట్టు తెలిసింది. నేతల అభిప్రాయాలు తెలుసుకుని ఇన్‌ఛార్జిలను ఖరారు చేస్తున్నారు. పోటీ చేసే స్థానాల విషయమై స్పష్టత ఇస్తున్నారు. వీరితో పాటు పలువురు ఎమ్మెల్యేలు క్యాంపు కార్యాలయానికి తమ సీటుపై పార్టీ ముఖ్యనేతలతో చర్చించినట్టు తెలుస్తోంది. గుంటూరు జిల్లా పొన్నూరు ఎమ్మెల్యే కిలారు రోశయ్య,పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం ఎమ్మెల్యే, విప్ ప్రసాదరాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, మంత్రి ఉషశ్రీ చరణ్, కడప జి ల్లా మైదుకూరు ఎమ్మెల్యే రఘురామరెడ్డి, కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా, మంత్రి శంకరనారాయణ సీఎంవో కు వచ్చి పార్టీ ముఖ్యనేతలతో మంతనాలు జరిపారు. కొంతమందికి సీటు ఇవ్వడం కుదరదని, అధికారంలోకి వచ్చాక ప్రత్యామ్నాయం చూస్తామని చెప్పినట్టు తెలిసింది. నిన్న ఉభయగోదావరి జిల్లాల నేతలతో చర్చించిన సీఎం.. మంగళవారం మరి కొంతమంది నేతలు, ఆశావహులతోనూ చర్చించారు. రెండు రోజుల్లో పలు నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జిలను ఖరారు చేసి ప్రకటించే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.



## యువగళం బహిరంగ సభకు తెలుగు తమ్ముళ్లు

**నందిగామ, డిసెంబర్ 19, మేజర్ న్యూస్:** నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు బహిరంగ సభకు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో నందిగామ నియోజకవర్గం నుంచి రేపు పోలిపల్లి జరగబోయే యువగళం భారీ బహిరంగ సభకు నందిగామ నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. పట్టణ పార్టీ కార్యాలయం నుండి కార్యనిర్వాహక కార్యదర్శి యండ్రపల్లి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు మహంకాళి కోటి, గర్నిడి సురేష్, తోటకూర సూర్యనారాయణ, నాగ శ్రీను, శంకర్, అనుమోలు సురేష్ బహిరంగ సభకు తరలి వెళ్లారు.

# కౌలు రైతుకు ఎమ్మెల్యే, పలువురు నేతలు పరామర్శ





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామానికి చెందిన తక్కెళ్ళ వెంకట పూర్ణయ్య 15 ఎకరాలు కౌలు చేస్తూ ఇటీవల వచ్చిన మిచాంగ్ తుఫాన్ దాటికి పంట మొత్తం నేలపాలు కావడంతో కోత కోసేందుకు కూలీలు రూ.10 నుండి 12 వేల వరకు అడుగుతున్నారని అంత డబ్బు ఆయన దగ్గర లేకపోవడంతో చేసేది ఏమీ లేక మంగళవారం ఉదయం పురుగుల మందు సేవించి ఆత్మహత్యా ప్రయత్నానికి పాల్పడటంతో ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న తక్కెళ్ళ వెంకట పూర్ణయ్యను శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పరామర్శించి వెంకట పూర్ణయ్య కౌలు పొలం విషయం పై వ్యవసాయ అధికారితో మాట్లాడి పూర్తి నష్ట పరిహారం అందేలా ప్రభుత్వం అన్ని రకాలుగా తోడుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. దీంతో పాటు జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, రాష్ట్ర యువజన కార్యదర్శి గాజుల జయగోపాల్ తదితరులు పాల్గొన్నారు. జనసేన జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు కౌలు రైతు ఆత్మహత్యా ప్రయత్నం గురించి తెలుసుకుని వైద్యశాలకు వెళ్ళి పూర్ణయ్యను కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి మాట్లాడారు. పూర్ణయ్య ఇప్పటికే 3 లక్షలకు పైగా వడ్డీలకు తెచ్చి సాగు చేశారని, ఖర్చులకు కూడా రావనే ఆలోచనతో పురుగుల మందు సేవించి సృహ తప్పి పడిపోవడంతో సాటి రైతులు, బంధువులు ఆసుపత్రికి చేర్చడం దురదృష్టకరం అన్నారు. నియోజకవర్గంలో గత వారం రోజుల క్రితం కొత్తపాలెం గ్రామానికి చెందిన రైతు ఆత్మహత్య చేసుకోవడం, ఈ రోజు మరో రైతు పూర్ణయ్య ఆత్మహత్య చేసుకోవడం చాలా భాదాకరం అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మాజీ రైతు ప్రభుత్వం అని సంక్షేమ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటాం అని చెప్పుకుంటూ రైతులకు మాత్రం చేసింది ఏమీ లేదన్నారు. ప్రభుత్వం వెంటనే ఆత్మహత్యా ప్రయత్నం చేసుకున్న కౌలు రైతుకు 15 ఎకరాల పొలాన్ని ఎకరానికి 40 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం చెల్లించి ఆ కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన అవనిగడ్డ పట్టణ అధ్యక్షులు రాజనాల వీర బాబు, ఉపాధ్యక్షులు ఆలమల చంద్రబాబు, అవనిగడ్డ పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నపరెడ్డి ఏసుబాబులతో పాటు పలువురు పాల్గొన్నారు.



## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీకి వినతి

**నందిగామ, డిసెంబర్ 19, మేజర్ న్యూస్:** వీరులపాడు మండలం అల్లూరు గ్రామంలో ఉన్నా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలనీ కోరుతూ కృష్ణ - గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కే.ఎస్ లక్ష్మణ్ రావు కి ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జి.గోపి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సరైన సదుపాయాలు లేవని, ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు కూడా ఇవ్వడం లేదని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్లస్ టు బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు సొంత భవనాలు ఏర్పాటు చేసి పాఠ్య పుస్తకాలు ఇతర సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్లస్ టు బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి వర్కర్స్ మానవహారం



**నందిగామ, డిసెంబర్ 19, మేజర్ న్యూస్:** అంగన్వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నందిగామ గాంధీ సెంటర్ లో అంగన్వాడీ కార్యకర్తలు మానవహారం నిర్వహించారు. గత ఎనిమిది రోజులుగా అంగన్వాడీ వర్కర్స్ ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం హేయమైన చర్య అని సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే అంగన్వాడీ వర్కర్స్ కు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఎఫ్,ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమరావతి జెఎసి నాయకులు పోతుల బాల కోటయ్య, కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, నాయకులు సయ్యద్ ఖాసిం తదితరులు సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కొల్లి సరళ, సుజాత, లక్ష్మీ, మహాలక్ష్మీ,వేణు, వెంకట్రావమ్మ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల ఆస్తులకు రక్షణ కరువు



**మొవ్వ మేజర్ న్యూస్:** ఇటీవల రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ 2022 చట్టం వలన ప్రజల ఆస్తులకు రక్షణ కరువుతోందని మొవ్వ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి. మురళి అభిప్రాయపడ్డారు. మంగళవారం బార్ అసోసియేషన్ సభ్యులు ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని తహసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ 2022 చట్టం ప్రకారం సామాన్యులకు భూ వివాదాలు పరిష్కారం కావని అన్నారు. ఈ చట్టం వల్ల ప్రజల హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ల్యాండ్ టైటిలింగ్ చట్టం 2022 ను ఉపసంహరించుకోవాలని మురళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మురళి తో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు యార్ల గడ్డ చిన్నారావు, బొల్లా అశోక్ వర్ధన్, తాడిశెట్టి రాంబాబు, ఏ. దైవ కృప, కే మోహన్, వై.పూర్ణ మల్లికార్జున ప్రసాద్ తదితరులు తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ కు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

## దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



దుగ్గిరాల,మేజర్ న్యూస్ : దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకులను ఘనంగా నిర్వహించారు .ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోవైద్యులు షేక్ అబ్దుల్ రహమాన్, సి .ఇందిర, సిహెచ్ఓ ఎస్ జానమ్మ, హెచ్ పి భాగ్య లలిత, కాజా, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొని క్రిస్మస్ కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు.కున్నారు.

## ఘనంగా దళిత బహుజన జేఏసీ కన్వీనర్ చిలకా బసవయ్య పుట్టినరోజు వేడుకలు



తుళ్లూరు మేజర్ న్యూస్ : మంగళవారం దళిత జాతి ముద్దుబిడ్డ అమరావతి ఉద్యమ పోరాట యోధుడు దళిత బహుజన జేఏసీ కన్వీనర్ చిలకా బసవయ్య పుట్టినరోజు సందర్భంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యార్థులు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ముందుగా డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూల మాల లు వేసి నివాళులు అర్పించారు అనంతరం చిలకా బసవయ్య మాట్లాడుతూ యూనివర్సిటీలో ఉన్నటువంటి దళిత బిడ్డల సమస్యలకు తాను అండగా ఉంటాను అని అన్నారు కార్యక్రమంలో ఆచార్య చిలకా రిషి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేత తోకల నాగేశ్వరరావు మృతి బాధాకరం

### కుటుంబ సభ్యులను ఓదార్చిన వైసీపీ నేతలు



తుళ్లూరు జ రాజధాని ప్రాంతంలోని బోరిపాలెం గ్రామానికి చెందిన వైసిపి నేత తోకల నాగేశ్వరరావు మరణించడం ఎంతో బాధాకరమైనటువంటి విషయమని తాడికొండ నియోజకవర్గ నేతలు డొక్కా మాణిక్య వరప్రసాద్ కత్తెర సురేష్ కుమార్ శృంగారపాటి సందీప్ తదితర నేతలు అన్నారు గత నాలుగు రోజుల నుండి ఆరోగ్యం క్షీణించటంతో ఆయన ఆస్పత్రిలో మరణించాడు ఈ మేరకు స్వగ్రామమైన బోరిపాలెం లో ఇంటికి మంగళవారం వైసీపీ నేతలు పెద్ద ఎత్తున తోకల నాగేశ్వరరావు అంత్యక్రియల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు అహర్నిశలు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తుల్లో నాగేశ్వరరావు ముఖ్యుడని అన్నారు అదేవిధంగా ఉన్నది ఉన్నట్టు ముక్కుసూటిగా వ్యవహరించే వ్యక్తి నాగేశ్వరావు అని అలాంటి వ్యక్తి మన మధ్యన లేకపోవడం జీర్ణించుకోలేనటువంటి విషయం అని అన్నారు పలు రాజకీయ పార్టీలు చెందిన వారు కూడా నాగేశ్వరరావు మృతి పై ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

# జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు 25వేలు బహూకరణ



దుగ్గిరాల మేజర్ న్యూస్ : పాఠశాలలో విద్యను బోధించడంతో. పాటు విద్యార్థులను పలు సాంస్కృతి కార్యక్రమాలలో పాల్గొనే విధంగా మోటివేట్ చేస్తూ ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేయడమే విధిగా భావిస్తూ ,మరోవైపు పని చేసే పాఠశాలకు పుట్టినరోజును పురస్కరించుకుని 25 వేల రూపాయల విరాళం.ను అందించిన ఘనత ఆ ఉపాధ్యాయురా.లు కే దక్కుతుంది. దుగ్గిరాల మండల పరిధిలోని దుగ్గిరాల జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ఆలూరు శోభారాణి తన పుట్టినరోజును పురస్కరిం చుకొని పాఠశాలకు 25 వేల రూపాయలను బహు కరించారు. పాఠశాల తరఫున సహచర ఉపాధ్యా యులు ధన్యవాదాలు తెలుపుతున్నారు. పాఠశాల లోవిద్యను బోధించడమే గాక పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా. తీర్చిదిద్దడ. తోపాటు విద్యార్థుల పుట్టినరోజున ఒక పూల మొక్క. బహుకరించే విధంగా విద్యార్థులను మోటివేట్ చేశారు. సరస్వతి నిలయంగా పాఠశా లను తీర్చిదిద్దేందుకు విద్యార్థుల.లో శాస్త్ర సాంకేతిక విజ్ఞానంను మరింతగా పెంచుకునేం దుకు మెదడుకు పదును పెడుతున్నారు. ఆటల పోటీలను నిర్వహిస్తూ విద్యార్థులకు డిబేట్, క్విజ్ డ్రాయిం గ్ తో పాటు వివిధ పోటీల్లో పాల్గొనే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. పాఠ శాలకు టైమునకు హాజరయ్యే విధంగా చూడ టంతో పాటు ఉత్తీర్ణత శాతంను. పెంచేందుకు కృషి చేస్తూ పాఠశాలలోనీ మైదానమును పూల మొక్కలతో నింపుతున్నారు. విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ. ఎప్పటికప్పుడు నిఘా వేసి విద్యా ర్థులకు సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. ప్రతివారం సబ్జెక్టులు పరంగా పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులకు పరీక్షలు అంటే భయం లేని విధంగా తర్ఫీదునిస్తూ విద్యార్థులలో. ధైర్యాన్ని నింపుతూ చదువులో. ముందుండే విధంగా ధైర్యాన్ని నింపుతున్నారు. విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని నింపడంతో పాటు, సమాజం పట్ల తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల గౌరవంగా మెలిగే పట్ల విధంగా శ్రద్ధ తీసుకుంటూ, పుట్టి నరోజు న. విరాళాలను అందజేసిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు శోభారాణి సేవలను పలువురు కొనియాడుతున్నారు.

# పెదకాకాని శివాలయంలో మహా మంగళ పూర్ణాహుతి



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి సన్నిధిలో శ్రీ విష్ణుభట్ల ఆంజనేయ చయనులు, తెనాలి వారి పర్యవేక్షణలో బుధవారము నుండి శుక్రవారము వరకు జరుగు శ్రీ కోటి లలితానామ జప యజ్ఞ పూర్వక ఏకాథ కుండాత్మక సప్తమ సహస్త్ర చండీ మహారుద్ర నవగ్రహ లక్ష్మీ గణపతి మహాయాగము మంగళవారము ఉదయం మహాన్యాస పారాయణము, వేద పారాయణములు, మహస్వామి వారి పంచలోహ విగ్రహమునకు విశేష ఫలరస ద్రవ్యములతో మహారుద్రాభిషేకము, పాదపూజలు, చండీ హెూమములు, రుద్ర హెూమములు, నవగ్రహ హెూమములు, ఆవహంతి, ఆయుష్య హెూమములు మరియు జపములు జరుగునని సాయంత్రం గం.4.00 నుండి వేద స్వస్తి, చండీ-రుద్ర-నవగ్రహ హెూమములు, చతుర్వేద స్వస్తి, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగము జరిగినవి. బుధవారము ఉదయం 8.00 నుండి వేదపారాయణములు, చండీ సప్తశతీ హెూమములు, రుద్ర- నవగ్రహ హెూమములు, విశేష హెూమములు, సహస్ర చండీ హెూమ కార్యక్రమములు పూర్తి, ఆ సందర్భములో అగ్ని రూపముగా ఉన్న శ్రీ దుర్గాదేవికి విశేష మహాహుతులతో మూలమంత్ర హెూమము మరియు జప ములు అనంతరము మహామంగళ పూర్ణాహుతి, వసోర్ధార, యజ్ఞరక్షాధారణ, వేదాశీర్వ చనం, ఋత్వి క్కులకు సన్మానము, మంగళహారతి, వందన సమర్పణ, విరామ సమర్పణ, విరామ సమయ ములలో పండితులచే ధార్మిక ప్రసంగములతో యాగ కార్యక్రమ ములు పూర్తి అగునని శ్రీ విష్ణుభట్ల ఆంజనేయచయనులు తెలిపారు. బుధవారము జరుగు మహా మంగళ పూర్ణాహుతి నందు భక్తులు పాల్గొన్ని జగన్మాత యొక్క అనుగ్రహ మునకు పాత్రులు కావలసినదిగా ఆలయ సహా యకమీషనరు యన్.శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# అంగన్వాడి సమ్మెకు సంఘీభావం తెలిపిన ప్రజానాట్యమండలి



పెదకాకాని మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పాద యాత్రలు గుంటూరు నుండి బయలుదేరి పెదకాకాని సెంటర్ వరకు పాదయాత్ర చేసుకుంటూ వచ్చిన సందర్భంగా పెదకాకానిలో అంగన్వాడి కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలుపుతూ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి గుం టూరు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రజానాట్య మండలి అధ్యక్ష కార్యదర్శులు చంద్ర నాయక్ పెంచలయ్య మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికారంలోనికి రాకముందు నేను అధికారంలోకి వస్తే అంగన్వాడి వర్కర్లకు తెలంగాణలో కంటే వెయ్యి రూపాయలు అదనంగా జీతం ఇస్తానని నమ్మించి ఓట్లు వేయించుకొని గజ్జమెక్కిన తరువాత ఉన్న జీతానికి వెయ్యి రూపాయలు మాత్రం పెంచి ఇంతకంటే నేను ఇచ్చేది లేదు అని చేతులు దులుపుకున్న మహా ప్రబుద్ధుడు సీఎం జగనన్నారు ఇప్పటికైనా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు అంగన్వాడి కేంద్రాలకు అద్దె బకాయిలు చెల్లించాలని అసిస్టెంట్లకు ప్రమోషన్లు కల్పించాలని రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకి పెంచాలని రిటైర్మెంట్ తర్వాత బెనిఫిట్స్ ఐదు లక్షలకు తగ్గకుండా ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం అంగన్వాడిలు చేసే సమ్మెకు మద్దతు ప్రకటిస్తున్నామన్నారు, శాంతి ప్రేమ కరుణ దయ మంచితనం మాన వత్వం సమానత్వం సమన్యాయం సౌభ్రా తత్వం కోసం ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ జాతీయ స్థాయి పాదయాత్రలు డిసెంబరు 18 నుండి 22 వరకు జరుగుతాయని అందులో భాగంగా ఈరోజు గుంటూరు నుండి ప్రారంభించ బడిందని ముగింపు విజయవాడలో జరుగుతుంద న్నారు సమరశీల ఉద్యమాల రథసారథి భారత దేశ కళా రంగానికి స్ఫూర్తిని చైతన్యాన్ని కలిగించి కళాకారులను సంఘటిత శక్తిగా ముందుకు నడిపించే శోధక శక్తి ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ IPTA అఖిలభారత ప్రజానాట్యమండలి 1943లో బ్రిటిష్ పాలకుల బానిస చెర నుండి మాతృభూమి విముక్తికై సాగిన వీరోచిత స్వాతంత్ర్య పోరాటంలో పొత్తిళ్ల లోనే పిడికిలి బిగించి స్వా తంత్రం మా జన్మ హక్కు అని ఎలిగెత్తి సాటి పోరా డిన కళా సంస్థ ఇప్తా అన్నారు అంతర్జాతీయంగా సాంస్కృతిక సంస్థలను ఏకం చేసి ప్రజాస్వామ్యాన్ని ప్రజాస్వామ్య వాదాన్ని వలసవాదులను పారద్రోలి ప్రజాస్వామ్యం సెక్యూరిలియం స్వతంత్ర ఆర్థిక అభివృద్ధి నెలకొల్ప టానికి స్వాతంత్ర్యకాలంలో IPTA నిర్వహించిన పాత్ర అజరామమం అన్నారు మెరుగైన జీవితం సాధించటం కోసం సాంస్కృతి కంగా జోక్యం చేసుకోవటానికి IPTA నిబద్ధతతో పోరాడుతుందని మెరుగైన సమ మానవ జీవితం అనే లక్ష్యాన్ని బహుముఖ ప్రమాదాలు చుట్టుముడు తున్నాయన్నా రు సాహిత్యం నాటవరంగ సంస్థలు కలలు ఇతర కళారూపాలతో కూడిన సాంస్కృతిక అభివ్యక్త ప్రజలలో చైతన్యం విధంగా ఉండాలని మనిషిని మనిషినిగా జీవించేలా చూసేది IPTA అన్నారు అందుకే మహనీయులు రచయితలైన వేమన అన్నమయ్య గుర్రం జాషువా శ్రీ శ్రీ మహా త్మా జ్యోతిరావు పూలే మహాత్మ గాంధీ అంబేద్కర్ పులుపుల శివయ్య గరికపాటి రాజారావు గురజాడ అప్పారావు కందుకూరి వీరేశలింగం పంతులు లాంటి ఆదర్శప్రాయుల ఆశయాలను దేశ సమైక్య తను మత సామరస్యాన్ని సమన్యాయాన్ని ప్రేమతో కరుణతో ప్రజలన్నీ చైతన్య పరచవలసిన సమ యం ఆసన్నమైందన్నారు ప్రజానాట్యమండలి జాతీయ అధ్యక్షులు కామ్రేడ్ గని మాట్లాడుతూ శాంతి ప్రేమ కరుణ దయ అనే నినాదంతో కార్యక్ర మాన్ని రూపొందించుకొని అభ్యుదయ భావజాలంతో కూడిన ప్రగతిశీల ప్రజాస్వామ్య సాహిత్య కళా సంస్థల సహకారంతో భారతదేశ ముద్దుబిడ్డ సాహిత్ భగత్ సింగ్ జయంతి సెప్టెంబర్ 28న రాజస్థాన్‌లో గల అల్వార్లో ప్రారంభమై దేశంతో 22 రాష్ట్రాల గుండా ప్రయాణించి చివరిగా 2024 జనవరి 30 గాంధీ వర్ధంతి నాటికి ఢిల్లీలో పాద యాత్రలు ముగించాలని దేశవ్యాప్తంగా పాదయాత్ర లు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి నాయకులు నజీర్ పిచ్చయ్య ఆర్ రామ కృష్ణ మహంతి లక్ష్మీనారాయణ ధోనేపూడి సూరిబా బు శివయ్య అనంతలక్ష్మి నియోజకవర్గ సిపిఐ కార్య దర్శి పుప్పాల సత్యనారాయణ సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి జిల్లా బాబురావు కూసం నాగిరెడ్డి దావూద్ కిరణ్ ఏఐ ఎస్ఎఫ్ నాజర్ ఏఐవైఎఫ్ చైతన్య ఆసాభి పాల్గొన్నారు

# అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా 8వ రోజు వంటావార్పు కార్యక్రమం



పొన్నూరు మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం 8వ రోజు వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. వంట వార్పు కార్యక్రమం ద్వారా అంగ న్వాడీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు నాయకులు నిమ్మకూరు రమేష్ బాబు మాట్లాడుతూఅంగన్వాడీ సమస్య పట్లరాష్ట్ర ప్రభు త్వంమొండివైఖరితో వ్యవహరిస్తుందన్నారు . అంగన్వాడీల డిమాండ్లలో ఏ ఒక్క అంశం మీద కూడా గత చర్చల తర్వాత ఏమి అభివృద్ధి అనేది లేదన్నారు. చర్చల్లో పురోగతి లే కపోవడం వల్ల చర్చలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. అందు వల్ల సమ్మె యదాతాదంగా కొనసాగుతుందన్నారు. ఓ ప్రక్క అధికారులు చర్చలు కొనసాగిస్తూనే మరో ప్రక్క అంగ న్వాడీ కేంద్రాల తాళా లు పగలగొ ట్టడం, నిర్బం ధాల్ని ప్రయోగించడం లాంటి పద్ధతుల్ని విరమించు కోవాల ని సిఐటియు నాయకత్వం స్పష్టంగా తెలియజేసిందన్నా రు. తాళాలు పగలుగొట్టమనే ఆదేశాలు మేము ఇవ్వలేదని బొత్స సత్యనా రాయణ ఒక ప్రకటన కూడా చేశా రని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వకుండా ఎవరు తాళాలు పగలగొడుతున్నారని ఆయన ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొడితే అది దొంగతనం అవుతుంది కదా అందుకని వారి పై క్రైమ్ కేసులు పెట్టిస్తారాఅని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. అంగన్వాడీ సెంటర్లో అనేక వేల రూపాయల సరుకులు ఉం టాయి. ఆ సరుకుల్ని ఎవరు తీసుకెళ్తున్నట్టు, ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడితే వాళ్ళ మీద రాష్ట్ర ప్రభుత్వం క్రిమినల్ చర్యలు తీసు కోవాలని వారి మీద కేసులు పెట్టాలని కూడా కోరు తున్నా మనీ ఆయన పేర్కొన్నారు. అంగన్వాడీలవి న్యాయసమ్మతమైన పోరాటం. అంగన్వాడీ వర్కర్స్ ,హెల్పర్స్, మినీ వర్కర్లు నాలుగేళ్ల నుంచి కూడా పదేపదే ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు వేడుకున్నా వారి సమస్యలు కనీసం చర్చించలేదని, ఎటువంటి ప్రయత్నం చేయలేదని. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల దగ్గరకు వచ్చేసరికి హడావుడి చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు కూడా పరిష్కరించేటువంటి దిశగా చర్చలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. త్వరగా సమ్మెను విరమించడానికి జీతాలు పెంచాలి .రాష్ట్ర ప్రభుత్వం అట్టడుగు ఉద్యోగికి బేసిక్ 20వేల రూపాయలు ఇస్తున్నారు. ఆ జీతం హెల్పర్ కి వర్తిస్తుంది. వర్కర్ కి 26,000 నెలకు వర్తిస్తుంది. ఈ జీతాలు పెంచాలని మేము సిఐటి యు తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇప్పటికైనా జీతాలు పెంచాలని ,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీని చెల్లించాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన అయ్యేవరకు కూడా నిరవధిక సమ్మె కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనల ప్రకారమే ఫారం 6, ఫారం 7 పెట్టడం జరిగింది



పొన్నూరు మేజర్ న్యూస్ : ఎన్నికల నియమ నిబంధనలు ప్రకారమే ఫారం 6 ,ఫారం 7 పెట్టడం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాల యం మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మన్నవ గ్రామంలో ఎప్పటి నుండో వుండని వారివి, అస్సు లు వారు ఉన్నారో లేరో కూడా తెలియని ఓట్లు మాత్రం ఫారం లు దరఖాస్తు చేయటం జరిగిం దని వారు పేర్కొన్నారు .మీకు లాగా దొంగతనం గా. తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లను తీసివేయటం, గ్రామంలో లేకపోయినా వారికి కూడా కొత్తగా ఓట్లను చేర్పిటం ఇలాంటివి మేము చేయ లేదని ,అది మీకు మీ పార్టీకి మాత్రంమే సాధ్య మనీ వారు విమర్శించారు .దొంగతనంగా నెట్ సెంటర్ లో కూర్చొని 100 కి పైగా తెలుగు దేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లను తీసివేయ టం, గ్రామంలో లేకపోయిన మీ పార్టీ కి ఓట్లు వేసుకోవడానికి కొత్త ఓట్లను చేర్చటంలాంటివి చేసింది మీరు మీ పార్టీ కాదా అని వారు నిలదీ శారు. ప్రతి ఇంటికి ఓట్లు వేరిఫికేషన్ జగిన్నపుడు బిఎల్ఓ లు ప్రతి ఇంటిని సర్వ చేసి లేని ఓట్లను తీసివేశారని వారు పేర్కొన్నారు మేము కూడా గ్రామంలో లేని వారు , గ్రామంతో సంభందం లేని వారి ఓట్లు కొన్ని వున్నాయి. వాటికి ఫారం7 పెట్ట టం జరిగింది. కావాలంటే విచారణ జరిపించుకో వాలని పేర్కొన్నారు.అధికారంలో వుంటేప్రభుత్వ అధికారులు మీకు అనుకూలంగా వున్నారని కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం చాలా విడ్డూరంగా ఉన్నదన్నారు. 2019 లో అధికారంలోకి వచ్చిన వైకాపా నాయకులు మన్నవ గ్రామంలో చేసిన అటువంటి మొట్టమొదటి పని తెలుగుదేశం పార్టీ నాయకుల మీద దాడి చెయ్యటం, వారి ఓట్లను తీసివేయ్యటం. మీకు అనుకూలం అయ్యిన వారి ఓట్లను చేర్చడం చేశారని వారు దుయ్యబట్టారు. 2024 లో తెలుగుదేశం పార్టీ, జనసేన కలిసి నూతన ప్రభుత్వం ఏర్పాటు చేస్తాయ ఖాయమని అప్పుడు మీకు వడ్డీతో సహా తిరిగి ఇవ్వటం ఖాయమని వారు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు ,పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, నియోజకవర్గం యస్. సి సెల్ అధ్యక్షులుఎద్దుసోంబాబు,సముద్రల ఆశీర్వాదం, మధు, చిల్కా రవి, యేసుపాదం తదితరులు పాల్గొన్నారు.

# యువగళం -నవశకం సభకు తెలుగు యువత కదలి రావాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : యువ నేత లోకేష్ నిర్వహించే పాదయాత్ర ముగింపు సభకు భారీగా తరలి వచ్చి యువనేత నారా లోకేష్ తో గొంతు కలిపి నియంత పరిపాలనకు చరమగీతంపాడి నవశకానికి నాంది పలకాలని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మంగళవారం పిలుపునిచ్చారు. ”దగా పడ్డ తెలుగు ప్రజల నమ్మకమయి వంచించ బడ్డ నిరుద్యోగ యువజన విద్యార్థి లోక యువగళం నారా లోకేష్. అని అన్నారు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గ2023 జనవరి 27న తలపెట్టిన యువగళం పాదయాత్ర 226 రోజులుగా 97 నియోజకవవర్గాలలో 2100 గ్రామాలను పలకరిస్తూ 3132 కిలో మీటర్ల పాటు సాగిన సుదీర్ఘ పాదయాత్ర విజయనగరం జిల్లా భోగాపురం వద్ద పోలిపల్లిలో ముగింపు ఫలికారాన్నారు.”దగా పడ్డ తెలుగు ప్రజల నమ్మకమయి వంచించ బడ్డ నిరుద్యోగ యువజన విద్యార్థి లోక యువగళం అయ్యి నారా లోకేష్ బాధించ బద్ద ప్రజలు ,పీడిత వర్గాల లు చితికల బడ్డ జీవితాలలో నూతన వెలుగులు నింపే విశ్వాసంగా మహా శక్తిగా మారి ప్రజాగళం మే తన తన గళంగా రాష్ట్రవ్యాప్తంగా నియంతృత్వ వైకాపా ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలిచి ఆంధ్ర రాష్ట్ర ప్రజానికకి భరోసానిచ్చారని తెలిపారు. అటువంటి యువగళ పాదయాత్ర చరిత్రక ముగింపులో రేపు అనగా మధ్యాహ్నం 2.00 గంటలకు విజయనగరం జిల్లా పోలిపల్లిలో జరగబోయేఈ దశాబ్దపు అతిపెద్ద రాజకీయ పండుగ “యువగళం – నవశకం” భారీగా యువత విద్యార్థి నిరుద్యోగ లోకం పాల్గొని మీ పాదముద్రలు ఈ మహా సభలో ఉండేలా మద్దతు పలకాలని జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ పిలుపునిచ్చారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు

పెదకాకాని మేజర్ న్యూస్ : స్వయంభూ శ్రీ పుష్పాద్రి లక్ష్మీ నరసింహ క్షేత్రం నందు ది.23.12.2023, శనివారం వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) సందర్భంగా ఉ. 5.00 గం లకు శ్రీ పుష్పాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారికి సుప్రభాత సేవ, నవనీత హారతి ఉ.5.30 గం లకు తోమాల సేవ ఉ.6.00 గం లకు సహస్ర నామార్చన ఉ.7.00 గం లకు హారతి , మంత్రపుష్పం అనంతరం మహిమాన్విత దక్షిణావృత శంఖం తో తీర్థం ఇవ్వబడును. తదుపరి ప్రసాదవినియోగం జరుగును. .కావున భక్తులు విశేషముగా పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించి స్వామి వారి దివ్యానుగ్రహం పొందగలరని ఆలయ నిర్వహణ కమిటీ తెలిపింది



# మామిళ్ళపల్లి ఎంపీపీ పాఠశాలకు పలు ఉపకరణాల అందజేత



పొన్నూరు మేజర్ న్యూస్ : కీర్తి శేషులు పోలూరు కరుణకుమారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు మండల పరిధిలోని మామిళ్ళపల్లి ఎంపీపీ స్కూలుకు మంగళవారం రూ .50,000 పలు ఉపకరణాలను అందజేయడం జరిగింది. పాఠశాలకు అవసరమైన అహూజా మైక్ సెట్,3 బీరువాలు, అంగన్వాడీ పిల్లలకు అవసరమైన భోజనం ప్లేట్లు, ఎప్సన్ ప్రింటర్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ ఎల్ పిచ్చి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికై దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఆయన కోరారు . పాఠశాల ఉపకరణాలు అందజేసినపోలూరు కరుణకుమారి కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాములపాటి శైల నందిని, మాజీ సర్పంచ్ లంక పోతు పిచ్చిరెడ్డి పాఠశాల ఉపాధ్యా యులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజధానిలో అంగన్వాడీల భిక్షాటన



తుళ్లూరు మేజర్ న్యూస్ : మంగళవారం రాజధాని ప్రాంతం తుళ్లూరులో అం గన్వాడీ టీచర్లు, ఆయాలు భిక్షాటన చేశారు.స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న సమ్మె శిబిరం దగ్గర నుంచి భిక్షాటన ప్రారంభించారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా అంగన్వాడీ కేంద్రాల తాళాలను ధౌర్జన్యంగా పగులగొట్టి కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని అంగన్వాడీలు వాపోయారు. ప్రభుత్వ వైఖరి కారణంగానే జోలె పట్టామని చెప్పారు.సమస్యలు పరిష్కరిం చకుండా ప్రభుత్వం మమ్మల్ని రోడ్డెక్కేలా చేసిందని వాపోయారు.ఈ సందర్భం గా సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్య రాజు మాట్లాడుతూ, వారం రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని,సమస్యను జటిలం చేయవద్దని కోరారు.

# పెదపాలెం, పీర్లపాలెం, గొడవర్రు గ్రామాలలో వికసత్ సంకల్ప యాత్ర



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలోని పెదపాలెం ,పీర్లపాలెం, గొడవర్రు గ్రామాలలో మంగళవారం విక సత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. పెదపాలెం గ్రామం నందు గ్రామ సర్పంచ్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్. ఎంపీటీసీ , పు తుంబాక సత్య సాయి కృష్ణ ,మండల వ్యవసాయ అధికారి పి.శిరీష, మెడికల్ అధికారి దుర్గాప్రసాద్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డాక్టర్ హాసిని పాల్గొన్నారు . తదుపరి క్షయ వ్యాధి నివారణ చర్యలు గురించి సూపర్వైజర్ రవి ప్రసంగించారు .మండల వ్యవసా య అధికారి పి. శిరీష. మాట్లాడుతూ. వ్యవసాయ శాఖకు సంబంధించి డ్రోన్ ఫ్లేయింగ్ ద్వారా క్రిమిసంహారక మందులు ఏ విధంగా ఉపయోగించవచ్చు.నో రైతులకు వివరించారు.వీర్లపాలెం గ్రామం నందు నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ బి శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎం మహాలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో. యానిమేటర్స్ విలేజ్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్, డోక్రా మహి ళలు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## 8వ రోజు కి చేరిన అంగన్వాడీల సమ్మె





తాడేపల్లి మేజర్ న్యూస్ : కనీస వేతనం 26 వేలు, రిట్మెర్డ్ బెనిఫిట్స్, పెన్షన్ మొదలైన సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మె మంగళవారం 8 రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు మోకాళ్ళపై నుంచొని నిరసన తెలిపారు.అంగన్వాడీల సమ్మెకు సిపిఐ తాడేపల్లి తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వర్లు,తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పాతర్ల రమేష్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ శ్రీను,మద్దతు తెలిపారు. ఈ సమ్మెకు ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) మంగళగిరి ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షులు వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు సరళ, తబితా, కిరణ్మయ్, మాణిక్యం, శ్రీదేవి, భవాని, సుజాత, లక్ష్మి, శోభా, వరలక్ష్మి, ఫాతిమా, మాధూరి తదితరులు నాయకత్వం వహించారు.

## ప్రత్తిపాడు ఇన్చార్జ్ ని కలిసిన మీరజ్



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ బాలసాని కిరణ్ కుమార్ ను బుడంపాడు సొసైటీ అధ్యక్షులు ద్రాక్షారం మీరజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకేను అందించి అభినందనలు తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో తమ గెలుపుకు కృషి చేస్తానని సూచించారు. కార్యక్రమంలో గుంటూరు -1 పార్టీ నాయకులు విజయసారథి తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఓర్సు శ్రీనివాసరావు



గుంటూరు, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓర్సుశ్రీనివాసరావు నియమితులైన సందర్భంగా మంగళవారం గుంటూరు నగరం మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు ను సంపత్ నగర్ లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు శాలువా బొకేతో సత్కరించగా,మేయర్ ఆయనను అభినందించారు. కార్యక్రమంలో వైయస్సార్సిపి సీనియర్ నాయకులు అంగడి శ్రీనివాసరావు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దక్షిణ్యాలో కనుల పండుగగా సెమీ క్రిస్మస్ : డాక్టర్ టి వి రావు




గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : గుంటూరు నగర జె కె సి కాలేజీ రోడ్డులో గల మానసిక వికలాంగుల సంస్థఅయిన దాక్షిణ్య కార్యాలయ ఆవరణంలో. సంస్థ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ టివి రావు అధ్యక్షతన గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యున్నత వైభవంగా జరిగాయి. భక్తిశ్రద్ధలతో.. మానసిక వికలాంగులు ఆనంద ఉత్సాహాలతో క్రిస్మస్ గీతాలను ఆలపించారు. క్రీస్తు జననం గురించి.. క్రిస్మస్ యొక్క.. ప్రాముఖ్యత గురించి. విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరంగా చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ టివి రావు మాట్లాడుతూ... మానసిక వికలాంగులు ఎటువంటి సహాయత చర్యలు లేకపోవడంతో నిరుత్సాహంతో వాళ్ళు జీవితమును గడుపుతూ ఉండేవారిని .... వారి బాధలను దగ్గరుండి గమనించిన నేను వారికి మంచి జీవితాన్ని అందించాలనే సంకల్పంతో వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసి.. వారికి మంచి విద్యను అందించి.. వారికి కూడా సొసైటీలో మంచి గుర్తింపు తో పాటు .. కొత్త జీవితాన్ని ప్రారంభించడా ని కి కావలసిన విద్యను, ఆరోగ్యకరమైన క్రీడలను, పౌష్టిక ఆహారాన్ని దాక్షిణ్య సంస్థ అందించడం జరుగుతుందన్నారు. దాక్షిణ్యలో శిక్షణ పొందిన కొంతమంది నేడు సొసైటీలో ఉద్యోగాలను చేస్తూ.. వారి యొక్క అంగవైకల్యాణం మరిచి.. సొసైటీలో మంచి స్థానాన్ని సంపాదించు పోవడం నాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. కుల మతాల అతీతంగా.. వారిలో ఇలాంటి క్రిస్మస్ వేడుకలను జరుపుకో వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం క్రిస్మస్ కేకులు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో... మానవతా సేవా సమితి చైర్మన్ పావులూరి రమేష్, సెక్రెటరీ వై. రావు, దాక్షిణ్య డైరెక్టర్ వై పల్లవి, దాక్షిణ్య ప్రిన్సిపాల్ బి అరుణ శ్రీ తోపాటు పలువురు ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు, దాక్షిణ్య సిబ్బంది, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కంఠాస్ సంజీవని హాస్పిటల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు : తులసి ధర్మ చరణ్



గుంటూరు, మేజర్ న్యూస్ : సర్వమత సారాంశం ఒక్కటేనని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మ చరణ్ అన్నారు. రామచంద్రపురం గ్రామ పరిధిలో గల కంఠాస్ సంజీవని సైకియాట్రిక్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో తులసి ధర్మ చరణ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక రక్షకుడైన యేసు మానవాళి పాపాలు తొలగించేందుకు, సమస్త ప్రాణులపై అంతులేని ప్రేమను చూపి కరుణామయుడు అయ్యాడని పేర్కొన్నారు. యేసు బోధనలు అర్థం చేసుకుని క్రిస్టియన్లు, ప్రజలు కరుణాభావంతో కలిసిమెలిసి జీవించాలని సూచించారు. ఏసుక్రీస్తు ఎప్పుడూ ప్రేమను, కరుణను, క్షమను కలిగి ఉండాలని బోధించారని తెలిపారు. ప్రతిఒక్కరూ క్షమాగుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖఃశాంతులతో ఉంటుందని అన్నారు క్రైస్తవులకు హ్యాపీ, మేరీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేద సీడ్స్ తరపున హాస్పిటల్ సిబ్బందికి క్రిస్మస్ కానుకలను అందచేశారు. రోగులకు, స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ డాక్టర్ కంఠా జగదీష్, న్యూరో సర్జన్ డాక్టర్ చిట్టెం లక్ష్మణ్, డా. నాగరాజు, పుల్లగుర చంద్రశేఖర్, కదరి గణేష్, తేలప్రోలు వెంకట్రావు, గాజుల సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ ను కలిసిన పోసాని - నంది నాటకోత్సవాలకు ఆహ్వానం



గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రముఖ సినీ రచయిత డైరెక్టర్, ప్రొడ్యూసర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర టీవీ , నాటకరంగ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణ మురళి మంగళవారం లిగుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడులిని సంపత్ నగర్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు కలిసి ఈ నెల 23వ నుంచి గుంటూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించనున్న నంది నాటక పోటీల ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని మనోహర్ నాయుడు ని ఆహ్వానించారు. ఈ మేరకు ఆహ్వానం పత్రాన్ని అందజేశారు. .ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## యువగళం నవశకం ముగింపు సభకు గుంటూరు నుంచి భారీగా టిడిపి నాయకులు పయనం




గుంటూరు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలేపల్లి గ్రామంలో జరిగే సభకు పెద్ద ఎత్తున గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ మహమ్మద్ నసీర్, ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో భారీగా తెలుగుదేశం పార్టీ తూర్పు నియోజకవర్గ టిడిపి కార్యాలయం నుండి బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ రేపు విజయనగరం భోగపురం పోలేపల్లి లో జరగబోయే యువగళం నవశకం సభను టీడీపీ కార్యకర్తలు జనసేన కార్యకర్తలు రాష్ట్రంలో అన్ని ప్రాంతాలనుండి పాల్గొని విజయవంతం చేయబోతున్నారని, ఈ సభతో ఒక కొత్త అధ్యాయనికి నాంది పల్కబోతున్నామని, ఈ సభతో వైసీపీ పార్టీకి ప్రకంపణలు రావటం కాయమని అలాగే గుంటూరు తూర్పు నియోజకవర్గం నుండి పెద్దాయత్తున నాయకులు కార్యక ర్తలు అభిమానులు తరలి వెళ్తున్నామని తెలియచేసారు.

## కోవిడ్ పై అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం...!

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో మేజర్ న్యూస్ : పొరుగు రాష్ట్రాల్లో అత్యధిక కేసులు నమోదవుతున్న దృష్ట్యా రాష్ట్ర సన్నద్ధతపై సమీక్షించేందుకు ఆరోగ్య శాఖలోని సంబంధిత అధికారులందరిని శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. టి కృష్ణ బాబు మంగళవారం అప్రమత్తం చేశారు. జిజిహెచ్లలోని అన్ని ఆర్టిపిసిఆర్ ల్యాబ్లు యాక్టివేట్ అయ్యాయని రోజుకు కనీసం 1000 పరీక్షలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఇంకా, అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్లలో తగినంత ర్యాపిడ్ టెస్ట్ కిట్లు ఉంచనున్నారు. అవసరమైన మందులు, చేతి తొడుగులు, మాస్కులు, శానిటైజర్లు వంటి పిపిఇ పరికరాలు అన్ని ఆసుపత్రులలో ఉంచామని చెప్పారు.. ఎల్ ఎం ఓ, పి ఎస్ ఏ, ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, డి రకం సిలిండర్లు వెంటిలేటర్లు వంటి ఆక్సిజన్ సరఫరా ప్లాంట్లు పూర్తిగా పని చేస్తాయి. జ్వరం, దగ్గు మొదలైన తేలికపాటి లక్షణాలతో ఉన్న వ్యక్తులు ఇంట్లో ఒంటరిగా ఉండాలని మరియు లక్షణాలు తగ్గే వరకు ఇతరులతో సంబంధాన్ని నివారించాలని సూచించారు. రాబోయే రోజుల్లో వివిధ పండుగల దృష్ట్యా, ముఖ్యంగా పెద్ద సమావేశాలలో కోవిడ్ తగిన ప్రవర్తనను అనుసరించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. శబరిమల,వారు వెంటనే సమీపంలోని విలేజ్ హెల్త్ క్లినిక్లో తమను తాము పరీక్షించుకోవాలి.

# విద్యార్థి దశలోనే సామాజిక స్పూర్తి నేర్పాలి



**గన్నవరం, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ :** విద్యార్థి దశలోనే సామాజిక స్పూర్తి నేర్పాలాని అప్పుడే మెరుగైన సమాజం నిర్మించబడుతుందని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్, కృష్ణా జిల్లా దివ్యాంగుల హక్కుల పరిరక్షణ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ సంకాబత్తుల వెంకట్ అన్నారు. గన్నవరం మండలం దావాజిగూడెంలో స్పందన మానసిక వికాస కేంద్రంలో మంగళవారం దివ్యాంగుల బాలలు మధ్యలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ ద్వితీయ కుమారుడు మహేంద్ర రాయల్ జన్మదినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్, కృష్ణా జిల్లా దివ్యాంగుల హక్కుల పరిరక్షణ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ దివ్యాంగులను ఎంతో ప్రేమతో ఆచరించాలని, కుటుంబంలో వికలత్వంతో కూడిన బాలలు ఉన్నారని బాధపడకుండా నివారణకు మార్గం కోసం అన్వేషణ చెయ్యాలని అప్పుడే కొంత మార్గం సుముఖం అవుతుందని ఆయన అన్నారు. సహాయం చెయ్యాలంటే డబ్బు అవసరం లేదని కాస్తా మంచి హృదయం ఉంటే చాలని ఉన్న దాంట్లో సహాయం చెయ్యడమే జీవితానికి సార్థకతని ఆయన అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అనేది ఒక చిన్న సంస్థని కానీ ఈ రోజు ఎంతోమంది కి ఆసరాగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందని, అందరికీ ప్రయోజనం చేకూర్చే సేవా కార్యక్రమం చెయ్యడం పూర్వజన్మ సుకృతమని, స్పందన మానసిక వికాస కేంద్రం అనేది ఒక దేవాలయంగా అనుకోని నిత్యం నిత్యం సేవలు చెయ్యడం జరుగుతుందని అందులో భాగంగా దివ్యాంగులకు ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు అందించడం జరుగుతుందని, ఆపదలో ఉన్నవారికి ఎదో రూపంలో సహాయం చేస్తున్నామని ఆయన అన్నారు. మా సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం, వికలత్వం పై అవగాహన సదస్సులు, వితంతువులకు,వృద్దులకు పేదలకు, విద్యార్థులకు అసరా నిలుస్తున్నామని వెంకట్ పెర్కొన్నారు. మా సంస్థ కరోనా క్లిష్టమైన పరిస్థితులలో వేలాది మంది కి చేయూత నిచ్చి ప్రజాప్రతినిధులు, అధికారులు సమాజిక వేత్తలు, విద్యావేత్తలు మన్ననలు పొందిందని వెంకట్ గుర్తు చేసారు. ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలు, దాతలు సహకారాలు అందించినట్లు అయితే మరిన్ని సేవలు చెయ్యడం జరుగుతుందని, మా సంస్థ కు సహాయం చేసే దాతలకు 80 జి ప్రకారం, కార్పొరేట్ సంస్థలకు సి.యస్.ఆర్ ప్రకారం టాక్స్ మినహాయింపు కలదని వెంకట్ తెలియజేసారు. అనంతరం స్పందన బాలలకు ప్రత్యేక విందుతో పాటుగా పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్, స్వీట్లు, పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో స్పందన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతు ఆత్మహత్యా ప్రయత్నం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న అశ్వరావుపాలెం గ్రామాని కి చెందిన తక్కెళ్ళ వెంకట పూర్ణయ్య పరిస్థితి 24 గంటలు గడిస్తే కానీ చెప్పలేం అని వైద్యులు సూచించారు. మంగళవారం ఉదయం మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామానికి చెందిన తక్కెళ్ళ వెంకట పూర్ణయ్య (38), 2 ఎకరాలు సొంతం, 15 ఎకరాల పోలాన్ని కౌలుకు చేస్తున్నాడు. ఇటివల వచ్చిన మిచాంగ్ తుఫాన్ దాటికి పొలం మొత్తం నేలకి వరగటంతో కోత కోయించడానికి కూలీలు 10 వేల నుండి 12 వేల రూపాయల వరకు అడుగుతున్నారని మనస్థాపం చెంది పురుగుల మందు సేవించి అపస్మారక స్థితికి చేరుకోవడంతో చుట్టు పక్కల రైతులు, బంధువులు, కుటుంబ సభ్యులు అవనిగడ్డ ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. వెంటనే వైద్యులు ప్రధమచికిత్స నిర్వహించి వైద్యం అందిస్తున్నారు. కొద్ది పొలాన్ని కోత కోయగా ఖర్చులు కూడా చేతికి రావని ఉద్దేశ్యంతో పురుగుల మందు సేవించారు. ఈ సందర్భంగా పలువురు వైద్య శాలలో పరామర్శించి ధైర్యం చెప్పారు.

## మాజీ ఎమ్మెల్యే వెంకటస్వామి కి ఘన నివాళి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** బందరు మాజీ ఎమ్మెల్యే బొర్ర వెంకటస్వామి 40 వర్ధంతిని పురస్కరించుకుని జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ బొర్ర వెంకటస్వామి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ వెంకటస్వామి ఆదర్శాలే నేటి తరానికి మార్గదర్శకాలని అన్నారు. బందరు ప్రజల ఆదరణ తో బందరు ఎమ్మెల్యేగా ఎన్నికైన దురదృష్టవశాత్తు అతి తక్కువ కాలంలో వారు మన మధ్య లేకపోవడం బాధాకరం అని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడుతూ వెంకటస్వామి సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని నేటి రాజకీయ నాయకులకు వారు మార్గదర్శకులు అని అన్నారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వారు లేని లోటు బీసీలకు తీరనిదని కోట్లు కూడబెట్టిన కన్న తండ్రిని గుర్తించని ఈ రోజుల్లో సుధాకర్ లాంటి కొడుకు ఉండటం బొర్రవెంకటస్వామి అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు జనసేన నాయకులు డివిజన్ ఇన్చార్జిలు కొట్టే వెంకటరావు, మణిబాబు,సుదర్శన్, శాయన శివ, నరహరశెట్టి రామ్ జ్యోతి, గంపలకృష్ణ, ఉడుముల బుజ్జి, ఏరువ శ్రీనివాస్, హర్ష పాల్గొన్నారు.

# మరో 5 డ్యూటీలకు అనుమతి ఇవ్వండి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** హైర్ బస్ యాజమాన్యానికి మరో 5 డ్యూటీలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ డిపో మేనేజర్ కె హనుమంతురావు కు హైర్ బస్ యూనియన్ ఆద్వర్యంలో వినతి పత్రం అందచేశారు. మంగళవారం డిపో మేనేజర్‌కు హైర్ బస్ యూనియన్ నేతలు జిల్లా ఎఐఐబిసి కన్వినర్ తోటపతి తాతయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హైర్ బస్ యూనియన్ అధ్యక్షులు అడ్డాడ ప్రసాద్, స్థానిక డిపో నేతలు మహేష్ బాబు, నవీన్, దుర్గా నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, చిట్టిబాబులతో పాటు పలువురు పాల్గొని అందించిన వినతిపత్రంలో హైర్ బస్ డ్రైవర్లపై ఫోన్ల ద్వారా పిర్యాదు చేస్తే దానిని పరిగణలోనికి తీసుకోకుండా డిపోకి వచ్చిన అనంతరం లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వమని డ్రైవర్ ని పిలిచి చర్చించాలని హైర్ బస్ డ్రైవర్ యాక్సిడెంట్ చేసినప్పుడు గానీ, ఆగినప్పుడు గానీ డిపో డ్రైవర్లను ఎలా ఎంక్వేరి చేసి విధులలోనికి తీసుకుంటారో హైర్ బస్ డ్రైవర్లను కూడా ఆ విధంగానే విధులలోనికి తీసుకోవాలని ఫుట్ బోర్డు ప్రయాణం ప్రమాధకరంగా ఉంది దానికి సంబంధించి కండెక్టర్ కూడా బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రతి రూట్ సర్వీసులలో బస్సులు వారి వారికి కేటాయించిన సమయంలో ప్రతి బస్సును తిప్పాలని కోరారు. డ్యూటికి వచ్చే కండెక్టర& టైమ్‌కి రాకపోవడం, స్టేజీల వద్ద ఎక్కే సమయం, దిగే సమయం సక్రమంగా సిగ్నల్ ఇవ్వకపోవడం, దిగే వారికి బెల్ కొట్టకపోవడం వలన సడన్ గా బ్రేక్ కొట్టడం జరుగుతుందని, దాని వలన ప్రయాణికులు డ్రైవర్లు



ఇబ్బందులు పడుతున్నారని డిపో బస్సుల మార్గం మధ్యలో ఆగిపోవడం వలన సరైన సమయంలో రాకపోవడం వలన హైర్ బస్సులకు సర్వీసు విపరీతంగా పెరుగుతుందని బస్సులో ఎక్కిన ప్రతి ఒక్కరికి టిక్కెట్, బస్సు పాస్ తో సహా ఎస్ ఆర్ లో కౌంట్ వచ్చేటట్లు కండెక్టర్లకు తెలియచేయాలని వినతి పత్రంలో కోరారు. సంస్థలో మేము కూడా భాగమే కాబట్టి మాకు తగిన గౌరవం ఇచ్చి సహృదయంతో మేము చేసుకునే 15 డ్యూటీలే కాకుండా మొత్తం 20 డ్యూటీలకు అనుమతి ఇవ్వాలని కోరారు.

# ప్రజా వ్యతిరేక చట్టంపై న్యాయవాదుల ఆగ్రహం

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ప్రజల హక్కులను హరించే ఏపీ భూ యాజమాన్య హక్కుల 22ను తక్షణమే రీకాల్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మచిలీపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. బార్ అసోసియేషన్ సభ్యులు నినాదాలు చేస్తూ న్యాయవాదులు సీనియర్ జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు మోటార్ సైకిల్ తో భారీ ర్యాలీగా మచిలీపట్నం సాయిబాబా గుడి, బస్టాండు, కోనేరు సెంటర్ మీదుగా స్థానిక ఎమ్మెల్యే పేరు నాని ఇంటికి, ఎంపీ బాలసౌరి క్యాంపు కార్యాలయానికి వెళ్లి వినతిపత్రాలను అందజేశారు. అనంతరం కలెక్టరేట్లో జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. నూతన చట్టం ఏకపక్షంగా రాత్రికి రాత్రి తీసుకురావడంతో దీన్ని చీకటి చట్టంగా న్యాయవాదులు అభివర్ణించారు. సివిల్ కోర్టు యొక్క పరిధిని తగ్గిస్తూ ప్రజల యొక్క భూమి యాజమాన్యాన్ని నిర్ణయించే హక్కు ప్రభుత్వం నిర్మించిన అధికారికి అప్పగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆ ప్రభుత్వ అధికారి నిర్ణయాన్ని ప్రశ్నించాలంటే ప్రజలు హైకోర్టుకు వెళ్లాలనే నిబంధన ఆ చట్టంలో పెట్టడం వల్ల న్యాయం ప్రజలకు అందుబాటులో లేకుండా పోతుందని న్యాయవాదులు పేర్కొన్నారు. ఇప్పటికే 41ఎ నోటీసు ద్వారా క్రిమినల్ కేసులలో వృత్తిని కోల్పోయిన న్యాయవాదులు నూతనంగా ఏర్పాటు చేసిన ఏపీ టైటిలింగ్ యాక్ట్ వలన సివిల్ కోర్టు పరిధి కూడా పూర్తిగా తగ్గిపోతుందని తెలియజేశారు. తద్వారా న్యాయ వ్యవస్థ యొక్క పవిత్రతను కోల్పోతామని న్యాయ వ్యవస్థను దెబ్బతీసే విధంగా ప్రభుత్వాలు ఈ విధమైన చీకటి చట్టాలు తీసుకురావడం అన్యాయమని న్యాయవాదులు



పేర్కొన్నారు. మచిలీపట్నం పురవీధులలో న్యాయవాదులు ప్లే కార్డులతో నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. డిఆర్ఓ న్యాయవాదులకు వినతిపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తుంగల హరిబాబు, కార్యదర్శి కొట్టి రఘురాం, కే. భాగ్యరాజా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, పుప్పాల ప్రసాదు, కునపరెడ్డి శ్రీనివాస్, పి. దేవేంద్ర కుమార్, మాదివాడ వెంకట నరసింహారావు లంకే వెంకటేశ్వరరావు బూరగడ్డ అశోక్ కుమార్, జీవీఎల్ నరసింహారావు, సిద్ధినేని సాయిబాబు, మహమ్మద్ మస్తాన్ కుంభంచరిత్ కార్తీక్ మహిళా న్యాయవాదులు,ఎస్.సుధాకర్ బాబు, అజ్మతునిస, రమాదేవి పలువురు సీనియర్ జూనియర్ పాల్గొన్నారు.

## 22, 23 తేదీల్లో కలెక్టర్లు, ఎస్పీల సమీక్ష విజయవంతానికి పటిష్ట ఏర్పాట్లు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024, ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై విజయవాడలో ఈ నెల 22, 23 తేదీ ల్లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో జరగనున్న సమీక్షా సమావేశాన్ని విజయవంతం చేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ, ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత కార్యకలాపాలపై రెండు రోజులపాటు జరగనున్న సదస్సుకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించేందుకు రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) ముఖేష్ కుమార్ మీనాతో కలిసి కలెక్టర్ డిల్లీరావు మంగళవారం నోవాటెల్ హోటల్‌ను సందర్శించి.. ఏర్పాట్లను పరిశీలించారు. సమావేశానికి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు, డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు సహా మొత్తం ఏడుగురు ప్రతినిధుల బృందం న్యూఢిల్లీ నుంచి రానున్న నేపథ్యంలో సదస్సు సజావుగా సాగేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశ మందిరంలో సీటింగ్, అడ్రెసింగ్ సిస్టమ్, భద్రత తదితర ఏర్పాట్లను ప్రణాళికాయుతంగా చేపట్టాలన్నారు. సదస్సుకు హాజరుకానున్న ఉన్నతాధికారులకు రవాణా, బస, వసతి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సదస్సు నిర్వహణకు నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్ వ్యవహరిస్తారని.. ప్రత్యేకంగా నియమించిన సమన్వయ అధికారులు, సహాయ సమన్వయ అధికారులు తమకు కేటాయించిన విధులను తు.చ. తప్పకుండా పాటించి సదస్సును విజయవంతం చేసేందుకు కృషిచేయాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. ఏర్పాట్ల పరిశీలనలో జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్, సబ్‌కలెక్టర్ అదితి సింగ్, డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావు, డీఎస్‌వో నాగేశ్వరరావు, డీఎంహెచ్‌వో ఉన్నారు.